18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 18 డిసెంబర్ 2024 | పేజీలు 13

ఈవీఎం గోడౌన్లను
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురము మేజర్ న్యూస్ :**
అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, తహసిల్దార్ హరి కుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిప్యూటీ తహసిల్దార్ దివాకర్ రావు, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలీ, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, బీఎస్పీ అంజయ్య, టిడిపి ప్రతినిధి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.




రాష్ట్ర రాజకీయాల్లో
## ఆ నియోజకవర్గం
# ఒక సంచలనం!

**టిడిపి కంచుకోట ఆ నియోజకవర్గం.**

**హిందూపురం అభివృద్ధిపై ఎమ్మెల్యే బాలకృష్ణ స్పెషల్ ఫోకస్.**

**ఎన్టీఆర్ నుంచి తనయుడు బాలయ్య వరకు..**

**రెట్టింపు మెజార్టీ తో దూసుకు వెళ్తున్న నియోజకవర్గం.**

**ప్రత్యర్థులు సైతం బాలయ్య పై ప్రశంసలు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఆ నియోజకవర్గం పేరు సంచలనం అని చెప్పవచ్చు. అన్న నందమూరి తారకరామారావు.. 1983 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఓటమి ఎరుగని నియోజకవర్గం. కాంగ్రెస్ జీన్స్ ద్వారా వచ్చిన వైసిపి అలాగే గ్రూపు రాజకీయాలతో పరాజయం పొందుతూనే ఉంది. దీంతో టిడిపికి ఆ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలలో ప్రతిసారి మరింత మెజార్టీని అందిస్తూ వస్తున్నారు, నియోజకవర్గ ప్రజలు. ఇంతకీ టిడిపికి జోష్ నింపుతున్న ఆ నియోజకవర్గం పేరు ఏమిటో తెలుసుకుందాం. ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గం.

హిందూపురం మేజర్ న్యూస్

03

హిందూపురం నియోజకవర్గం రాజకీయ పార్టీలకు ఒక స్పెషల్ అని చెప్పవచ్చు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పై పోటీ చేసిన ప్రత్యర్థులు ఘోరాతి ఘోరంగా ఓటమి చెందుతున్నారు అందుకు కారణం వైసిపి పార్టీ గ్రూప్ రాజకీయాలు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు హిందూపురం నియోజకవర్గం నుంచి రెండుసార్లు పోటీ చేసి గెలుపొందారు, తర్వాత తనయుడు హరికృష్ణ రెండు సార్లు పోటీ చేసి గెలుపొందారు, వీరిద్దరూ రికార్డును నందమూరి బాలకృష్ణ బ్రేక్ చేసి మూడోసారి హ్యాట్రిక్ కొట్టాడు. అందులోనూ సత్యసాయి జిల్లాలో 33 వేల మెజార్టీతో గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. ఇలా హిందూపురం నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీని గత 40 ఏళ్లుగా ఆదరిస్తూ వస్తున్నారు. గడిచిన కాలంలో ఒకసారి వెనక్కి చూసుకుంటే కాంగ్రెస్ జీన్స్ పెంచుకుంటూ వైసీపీలో కొనసాగుతున్న నాయకులు అదే గ్రూపు రాజకీయాలను కొనసాగించడంతో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఎన్నికల్లో కూడా హిందూపురం నియోజకవర్గంలో

**ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకాన్ని**
# అందరూ సద్వినియోగం చేసుకుందాం

**అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి పిలుపు**

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఈ పథకంపై అవగాహన సదస్సు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకుందామని అదనపు ఎస్పీ డి.వి. రమణమూర్తి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ అధికారులు సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకం గురించి పోలీసు సిబ్బందికి అవగాహన చేశారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ...ఇది ఎంతో మంచి పథకం అని, దీని ద్వారా రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవాలన్నారు. దీనివల్ల విద్యుత్ బిల్లు తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం ... జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సోలార్

మిగతా 4లో



ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు
# పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదు

**సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దు**

**కొత్త లబ్ధిదారుల ఎంపిక విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**హౌసింగ్ అధికారులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

02

**రామగిరి మేజర్ న్యూస్**
గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు.

# డంప్ "ఢీ" యార్డ్!!


నగరపాలక కౌన్సిల్ సమావేశం దృశ్యాలు


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కోఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి

- క్లియర్ చేయండి... మీ విచారణ తర్వాతే
- మేయర్ వర్సెస్ ఎమ్మెల్యే
- నగరపాలక కౌన్సిల్ తీరుపై సభ్యులు ముకుమ్మడిగా అసంతృప్తి
- ఆగ్రహం వ్యక్తం చేస్తూ అర్థాంతరంగా వెళ్లిపోయిన కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి
- సి బిల్లుల దొంగ లెక్కలు బయట పెట్టాలన్న కార్పొరేటర్ సైఫుల్లా
- కుక్కల ఆపరేషన్ లెక్క తప్పిందన్న డిప్యూటీ మేయర్ కొగటం
- సంయమనంతో సమాధానాలు ఇస్తూ సభ్యులను శాంతింపజేసిన కమిషనర్
- అనంత నగరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, మేజర్ న్యూస్:** ఇక లేవనెత్తరు.. ఆ సమస్య సద్దుమణిగింది అనుకున్నారు. మేము గెలిచామని ఒకరు. మేము గెలిచామని మరొకరు. ఒకరిలో ఒకరు లోలోనే యుద్ధ వాతావరణం తలపించారు. చెత్త సమస్యలోనే అవినీతిని అందరికీ తెలిసేలా డంప్" ఢీ "యార్డ్ పై గత నగరపాలక కౌన్సిల్లో సవాళ్లు విసురుకున్నారు. ఆ సవాళ్లకు తగ్గట్టుగానే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత నగరపాలక సంస్థలో జరిగిన అవినీతిని మరీ ముఖ్యంగా గుత్తి రోడ్డు డంప్ యార్డులో చెత్తను తరలించకుండానే తరలించినట్లుగా బిల్లులు చేసుకున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. కలెక్టర్ సైతం ఆగమేఘాల మీద జాయింట్ కలెక్టర్ ను విచారణ అధికారిగా ఆదేశించడం జరిగింది అయితే జాయింట్ కలెక్టర్ బదిలీపై మరో ప్రాంతానికి వెళ్లిపోవడంతో ఆ విచారణ కాస్త ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. దీంతో అటువైపు సవాల్ విసిరినా ఆ పాలకవర్గంలోని ముఖ్యులు తామే గెలిచామని లోలోన ఆనందపడ్డారు ఇప్పటికీ పడుతూనే ఉన్నారు. మంగళవారం అనంత నగరపాలక సంస్థలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మరోసారి ఈ డంపు యార్డ్ సమస్య తెరపైకి వచ్చింది. కౌన్సిల్ సమావేశం మొదట్లో సభ్యులంతా నవ్వుకున్నారు. ప్రతి కౌన్సిల్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇక్కడి ముఖ్య అధికారులు మారిపోతున్నారని, తామంతా పదే పదే సమస్యలు చెప్పుకోవడం ఇక్కడి ఉన్నత

మిగతా 4లో

## ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న సమర్పణ..

**ఆలయ ధర్మకర్త గురుస్వామి లింగమయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద వెలిసిన ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాల యంలో మంగళవారం ఆలయ ధర్మకర్త గురుస్వామి లింగమ య్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కొంగుబంగా రంగా విరాజిల్లుతున్న అయ్యప్ప స్వామిని నయన మనోహరంగా అలంకరించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప స్వామి మాలదారులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం నేషనల్ వైస్ చైర్మన్‌గా డా.బిఎస్ కృష్ణారెడ్డి నియామకం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి (నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం) ఇండియన్ బోర్డ్ సమావేశం నందు నేషనల్ చైర్మన్ మరియు సీఈఓ తూము రామచంద్ర నాయుడు అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, డాక్టర్ బి ఎస్ కృష్ణా రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిస్తూ, నేషనల్ వైస్ చైర్మన్ గా ఇండియన్ బోర్డ్ డైరెక్టర్ల సమావేశంలో ఎన్నుకు న్నారు. డాక్టర్ బి.ఎస్. కృష్ణారెడ్డి చేసిన సేవలను గుర్తించి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర అధ్యక్షులుగా, జాతీయ కార్యదర్శిగా, నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం నందు అనేక పదవులు పొంది పేద ప్రజలకు న్యాయం చేయడం జరిగిందని, అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లా, రాష్ట్రంలోనే అనేక సమస్యలపై పోరాటం చేసి బాధితులకు న్యాయం చేసిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని, కరోనా సమయంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం తరఫున కెనడా యూనివర్సిటీ నుండి పబ్లిక్ సర్వీస్ నందు డాక్టరేట్ పొందారని, రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగిస్తూ, జాతీయ ఉపాధ్యక్షులుగా ఎందుకన్నందుకు, నేషనల్ చైర్మన్ మరియు సీఈఓ తూము రామచంద్ర నాయుడుకి నేషనల్ బోర్డు డైరెక్టర్లకు అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాల హ్యూమన్ రైట్స్ సభ్యుల తరఫున సంతోషం వ్యక్తపరుస్తున్నామన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి ఎంపీడీవో శ్రీ లక్ష్మీ శంకర్‌ను మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఘనంగా సత్కరించారు. రెండు సంవత్స రాలగా అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తున్న లక్ష్మీశంకర్ గత రెండురోజుల క్రితం ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టడంతో కుందుర్తి గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, జమ్ముగుంపుల సర్పంచ్ గంగాధర్, ఎనుములదొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు ఎంపీడీవోను దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## భూవివాదాల పరిష్కారమే రెవెన్యూ సదస్సు లక్ష్యం

**- తహశీల్దార్ శ్రీనివాసులు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** భూవివాదాల పరిష్కారమే చేసేందుకే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనేక వివాదాలకు కారణమవుతున్న భూమి సమస్యలను చట్టభద్ధంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్టంగా రెవెన్యూ సదస్సులో భాగంగా మండల పరిధిలోని జమ్మకుంపల గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సైతం భూ సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూసమస్యలను తెలుసుకుంటున్నామని పేర్కొన్నారు. అనేక మంది రైతులు వారి పొలాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ముఖ్యంగా దేవాలయ, ప్రభుత్వ భూములు అన్యాకృతం అవుతున్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. సర్వేయర్లను పిలిపించి గ్రామాల్లో సర్వే చేసి ఆభూములను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజశేఖర్, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పే నాయక్, ఆర్డీవో శ్రీనివాసులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సుల నిర్వహణకు చర్యలు చేపట్టిందని రైతులు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పే నాయక్, గుంటకల్ ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం షేక్షాన్పల్లి పంచాయతీ పరిధిలోని పెన్నహోబిలంలో ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సుకు హాజరైన అధికారులకు గ్రామస్తులు అర్జీలను అందజేశారు. ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ అర్హత కలిగి, ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న నిరుపేదలకు వాటిపై హక్కులు కల్పించాలని తెలిపారు. రబీలో సాగుచేసిన ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేయాలని సూచించారు. వారికి పంట ధ్రువీకరణ పత్రాల పంపిణీలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని చెప్పారు. ప్రభుత్వం అందించే వివిధ వ్యవసాయ పథకాల లబ్ధి అర్హత కలిగిన ప్రతి రైతుకు అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ బోగనగౌడ్, ఆర్ ఐ రామకృష్ణ, రీ సర్వే డిటి పవన్ కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కే విజయకుమార్, పెన్నహోబిలం దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు, వీఆర్వోలు ఉల్లిగప్ప, గోపాల్, నాగన్న, గ్రామ సర్వేయర్ వినోద్ కుమార్, రైతులు ప్రసాద్ నాయక్, ఓబులేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించిన హీరేహాళ్ వైద్యురాలు నాజినీన్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే మడేనహళ్లి పంచాయతీలో మంగళవారం హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హీరేహాళ్ వైద్యురాలు నజినిన్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ శివ కుమార్ తెలిపారు. ఆరోగ్య విస్తరణ అధికారి రాజశేఖర్, ఎంఎల్పిహెచ్ మల్లికా, సుకన్య, గురునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలలో అక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

రాప్తాడు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు, గతంలో జరిగిన అక్రమాలు, అలాగే లబ్ధిదారులు ఎంపిక వంటి వాటి మీద మంగళవారం సాయంత్రం హౌసింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిఈ, ఏఈలు పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ప్రస్తుతం ఇల్లు లేని వారు ఎంతమంది ఉన్నారు.. ఎంత మంది ఇల్లు కావాలని కోరుకుంటున్నారు. అలాగే స్థలాలు లేని వారు ఎంతమంది ఉన్నారు. వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇళ్ల పట్టాలిచ్చే అంశం గురించి కూడా చర్చించారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రొద్బలంతో ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలకు పాల్ప డిన వారి మీద ఇప్పటికే విచారణ జరుగుతోం దని.. తప్పు చేసిన వారిపై తగిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ కాలం నుంచి సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని.. వారికి బిల్లులు విషయంలో కూడా జాప్యం ఉండకూడదని ఎమ్మెల్యే ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాల మీద త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం లబ్ధిదారులు ఎంపిక విషయం మీద పూర్తిగా దృష్టి సారించాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులకు కచ్చితంగా బిల్లులు వచ్చేలా చూస్తామని.. దీనిపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

## వంద శాతం తెదేపా సభ్యత్వం తీసుకున్న మొదటి గ్రామం పరిటాల రవీంద్ర స్వగ్రామం...

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...**



**రాప్తాడు, మేజర్ న్యూస్:** దివంగత టిడిపి నేత పరిటాల రవీంద్ర స్వగ్రామమైన రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ గ్రామంలోని ఓటర్లందరూ టిడిపి సభ్యత్వం తీసుకొని చరిత్ర సృష్టించారు. గ్రామంలో మొత్తం 581 మంది ఓటర్లు ఉండగా వీరిలో 11 మంది చనిపోయారు. మిగిలిన 570 మందిలో ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ రికార్డు సాధించిన ఏకైక గ్రామంగా వెంకటాపురం నిలిచిందని రాప్తాడు టిడిపి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చెప్పారు. వంద శాతం సభ్యత్వం నమోదు కావడం పట్ల ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హర్షం వ్యక్తం చేశారు.

## దుద్దేకుంట గ్రామంలో రెవెన్యూ సదస్సు

**రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిష్కార వేదికలు - ఆర్డీవో వసంత్ బాబు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కార వేదికల ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వసంతం బాబు తెలిపారు. దుద్దేకుంట గ్రామంలో తహసి ల్దార్ షర్మిల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశంను రైతులకు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రైతులు భూ సమస్యలను అధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కార దిశగా కార్యక్రమం సక్రమంగా వినియోగించుకోవాలని, రైతుల నుంచి వచ్చిన అర్జీలను త్వరగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలో రైతులు తమ భూములు సంబంధించిన అన్ని పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టులో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు. గ్రామ రైతుల నుంచి అధికారులకు భూ సమస్యలపై వచ్చినఅర్జీలకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్రశేఖర్, విలేజ్ సర్వేయర్ నీలకంఠ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ రత్నమ్మ గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు తిమ్మప్ప, రమేష్, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి, ఉప కమీషనర్ కె వాణి వారి పర్యవేక్షణలో దేవస్థాన ప్రాకార మండపం యందు నిర్వహించిన ఉభయ ఆలయముల హుండీ లెక్కింపు యందు 49 రోజులకు భక్తులు సమర్పించిన కానుకల వివరములు ఆలయాలు రూ,62,36,139లు, అన్న ప్రసాదం రూ.26,206లు మొత్తం రూ.62,62,345లు, బంగారు 000-007-001లు, వెండి 001-630-000 లు ఇతర దేశముల కరెన్సీ, 6 ఎన్ఓఎస్ 20 కెనడా డాలర్, నేపాల్ రూపీస్ 205/-, 1ఎన్ఓ 10 రియాల్స్ సౌదీ అరేబియా. ఈ హుండీ లెక్కింపునకు ఆలయ ఫౌండర్ ట్రస్టీ కె సుగుణమ్మ, దేవాదాయ శాఖా తరుపున అనంతపురం డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, దేవస్థాన ఎఇఓ వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు పి వెంకటేసులు మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది, పొరుగు సేవల సిబ్బంది, కసాపురం పోలీస్ స్టేషన్ హౌస్ సిబ్బంది, ఎపిజిబి సిబ్బంది, గుంతకల్లు వారు, వీరభద్ర సేవా సమితి సేవకులు, బళ్లారి వారు, మరియు శ్రీ హనుమాన్ సేవా సమితి, (ఆర్‌టిఎస్) సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు అర్బన్, రూరల్ పెన్షనర్స్ అసోసియేషన్ గుంతకల్లు కార్యాలయం నందు పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమ ము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు అధ్యక్షులుగా ఎం వీరబద్రయ్య వ్యవహరించడమైనది. అలాగే పి నారాయణస్వామి, ఎస్ మాబుపీరా, పి అశ్వర్తనారాయణలు పెన్షనర్ల గురించి వివరించారు. అనంతరం మస్తానయ్య సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రబియాబి, విశాలాక్షి, వసంతకు మారి, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానిక భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద మంజూరైన సిమెంట్ రోడ్డు, మురికి కాలువ నిర్మాణ పనులను నాణ్యతగా, వీలైనంత త్వరలో పూర్తి చేయాలని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం. రామాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, మండల పార్టీ కార్యదర్శి జంగడి గోవిందు, నాయకులు ప్యారం కేశవానంద, కండక్టర్ తిమ్మప్ప తెలిపారు. పట్టణంలోని 126, 129 బూత్ పరిధిలోని సత్యనారాయణ పేట పోతప్ప కట్ట వద్ద మంగళవారం సిమెంటు రోడ్డు, డ్రైనేజీ పనులకు బూత్ కన్వీనర్ నిమ్మల ప్రసాద్, చిట్టా రఘు తెదేపా నాయకులతో కలిసి భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పట్టణంలో రోడ్ల అభివృద్ధి పనులకు 1 కోటి 90 లక్షల ఉపాధి నిధులు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా మంజూరైన రూ 10 లక్షల ఉపాధి నిధులతో సత్యనారాయణపేటలో సిమెంటు రోడ్డు తో పాటు డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఉపాధి నిధులు మంజూరు చేయించినట్లు కొనియాడారు. పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రతి చోట సిమెంటు రోడ్ల ఏర్పాటుకు ఆర్థిక మంత్రి కేశవ్ కృషి చేస్తున్నారని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, కాలయాపన చేయకుండా సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని నాయకులు గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వడ్డే శివ శంకరయ్య, కురుబ రమేష్, పొత్తూరు నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సుంకన్న, ముక్కర బాలచంద్ర, జియో అనిల్, చెంగల నాగరాజు, వడ్డే చిన్నబాబు, మరుట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల నివాసంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం ..



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని వెంకటా పురం గ్రామంలో మంగళ ˇవారం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నివాసంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు స్వామి వారి భక్తి పాటలు పాడుతూ భజన చేశారు. ఈ కార్యక్రమం భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. పూజా కార్యక్రమ అనంత రం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అయ్యప్ప మాల ధారలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్ర రాజకీయాల్లో ఆ నియోజకవర్గం ఒక సంచలనం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎదురు ఉండకపోవచ్చు అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### హిందూపురం అభివృద్ధిపై ఎమ్మెల్యే బాలకృష్ణ స్పెషల్ ఫోకస్.

హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉండడంతో ఈసారి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. హిందూపురం మున్సిపాలిటీలో దాదాపు 38 వార్డులు ఉన్నాయి. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా కొనసాగుతుంది. కేవలం హిందూపురం మున్సిపాలిటీ టౌన్ పరిధిలోని రెండు లక్షలకు పైగా జనాభా నివాసం కలిగి ఉన్నారు. ఇలాంటి చోట తాగునీరు ఇరుకు రోడ్లు డ్రైనేజీ లైటింగ్ సిస్టం అంటే సమస్యలతో ప్రజలు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో దాదాపు 700 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అండర్ డ్రైనేజీకి ?450 కోట్లు,మరో 300 కోట్ల రూపాయలతో తాగునీరు, రహదారుల వెడల్పు, లైటింగ్ సిస్టం సర్వాంగ సుందరంగా మున్సిపాలిటీ అభివృద్ధి చేయనున్నారు. హిందూపురం రూరల్, చిలమత్తూరు, లేపాక్షి మండలాలకు సంబంధించి ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హిందూపురం నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడంతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలకు పరిష్కారం వంటి అభివృద్ధి పనుల్లో దూసుకు వెళ్తున్నారు కూటమి నాయకులు.

### ప్రత్యర్థుల సైతం బాలయ్య పై ప్రశంసలు

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ను ప్రత్యర్థి పార్టీలు అవకాశం కలిగించుకుని అందుబాటులో ఉండరంటూ ఆరోపణలు చేస్తుంటారు అప్పుడప్పుడు నందమూరి బాలకృష్ణ కి ముగ్గురు పిఏలు ఉన్నారు. ఒకరు అధికారికంగా కురువ బాలాజీ, మరొకరు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా శ్రీనివాసరావు, ఇంకొకరు అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ సురేంద్ర చూసుకుంటుంటారు. హిందూపురంలో ఎమ్మెల్యే కార్యాలయం నిత్యం ప్రజల కోసం తలుపులు తెరుచుకునే ఉంటాయి. ప్రజా సమస్యలపై నిత్యం ఫోకస్ పెడుతూ వాటే పరిష్కారం కోసం వ్యక్తిగత కార్యదర్శులు కూడా నిత్యం శ్రమిస్తూ ఉన్నారు. అప్పుడప్పుడు బాలయ్య గూడ తన స్పీచ్ లు అంటుంటాడు తాను ఎక్కడున్నా హిందూపురం నియోజకవర్గం మాత్రం నా గుండెల్లో ఉంటుంది అని ఆ విధంగానే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపించాలని సంకల్పంతో మాస్టర్ ప్లాన్ రాష్ట్రంలను ఒక స్పెషల్ గా తీర్చిదిద్దాలని సంకల్పిస్తున్నట్లు సమాచారం. మరో ఆరు ఏడు నెలల్లో హిందూపురం మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని రహదారులు లేని గ్రామాన్ని ఇక ఉండదు అనే కోణంలో అభివృద్ధి చేయాలని మరి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నాడంతో ప్రత్యర్థ పార్టీ నాయకుల సైతం ప్రత్యక్షంగా పరోక్షంగా బాలయ్య పై నా ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కొంతనపల్లిలో రెవెన్యూ సదస్సు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలం లోని కొంతానపల్లి గ్రామంలో తహసిల్దార్ నాగరాజు అధ్యక్షతన మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జాయింట్ ఎల్.పి.ఎమ్.ఎస్ విభజన కోసం 5 ధరఖాస్తులు, కొత్త పట్టదారు పాసుపుస్తకము ల కోసం 02 అర్జీ లు మొత్తం 07 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హనుమంతు , వీరాపురం మాజీ సర్పంచ్ సుంకన్న తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలోని సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాల గురించి వివరించిన ఎమ్మెల్యే**

**కలెక్టర్ వినోద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు గురించి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం కలెక్టర్ వినోద్ కుమార్ కావడంతో నేడు ఆయనకు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాల గురించి కలెక్టర్ కు వివరించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్ సమస్య, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, సెంట్రల్ పార్క్ స్థలం పరిరక్షణ, డ్రైనేజీ సమస్యలు ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కలెక్టర్ తో చర్చించారు. నగరపాలక సంస్థలో మున్సిపల్ కార్మికుల సంఖ్య పెంచే అంశం గురించి కూడా కలెక్టర్ తో మాట్లాడారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తమ వైపు నుంచి పూర్తిగా సహకారం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



## లత్తవరం గ్రామంలో తొలగిన రహదారి ఇబ్బందులు

**- మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కొండ రస్తా నుంచి సచివాలయం వరకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో మంజూరైన రూ.10లక్షల ఉపాధి నిధులతో రహదారి పనులు పూర్తిచేసినట్లు, దీంతో రహదారి ఇబ్బందులు తొలగిపోయాయని తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ గోవిందప్ప తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో ఉపాధి నిధులతో పూర్తిచేసిన సిమెంటు రోడ్డును మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సిమెంటు రోడ్డు ఏర్పాటుకు ఉపాధి నిధులు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు,తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వి లక్ష్మి, స్థానిక తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.



## ఘనంగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ పుట్టినరోజు వేడుకలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ పుట్టినరోజు వేడుకలు డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనయతుల్లా , హిందూపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ యం.ఇ. కిపాయతుల్లా ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ధీటైన నాయకురాలిని పిసిసి అధ్యక్షురాలుగా నియమించడం తెలుగు ప్రజల అదృష్టం అన్నారు. రాబోవు కాలంలో ఆంధ్ర ప్రదేశ్ లో షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పాలన తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కిఫాయతుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## పత్రికా ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. No.2340/2014/A1 తేది: 13/12/2024**

గుంతకల్లు పురపాలక సంఘం నకు చెందిన మున్సిపల్ షాపు రూములు తేది: 20-12-2024న ఉదయము 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనర గారి అధ్యక్షతన వేలము వేయుచున్నారు. కావున వేలములో పాల్గొనదలచిన వారు మిగిలిన వివరముల కొరకు మున్సిపల్ కార్యాలయము నందలి రెవెన్యూ విభాగము నందు A1 గుమస్తా గారిని సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. యిందు వెంట షాపు రూముల వివరముల జాబితాను జతపరచి సమర్పించడమైనది.

**వేలము వేయవలసిన 13 షాప్ రూముల వివరములు క్రింద పట్టిక**

| వ.నెం. | షాపు రూము గల స్థలము | షాపు రూము నెంబర్లు |
|---|---|---|
| 1. | పాత బస్టాండ్ నందు గల రూము | 83 (S.C) రిజర్వుడు |
| 2. | దినవారపు మార్కెట్ నందు గల షాపు రూములు | 40, 75 మరియు 96 |
| 3. | హంపయ్య స్టాల్స్ మొదటి అంతస్తు నందు | |
| | గల షాపు రూములు | 4A(S.C) రిజర్వుడు, 9A, 11A, 12A, 13A (S.T.) రిజర్వుడు, 14A, మరియు 17A (స్టయిర్ కేసు) |
| 4. | ప్రకాశం స్టాల్స్ సి బ్లాక్ మొదటి అంతస్తు నందు గల షాపు రూము | 7C |
| 5. | ప్రకాశం స్టాల్స్ డి బ్లాక్ మొదటి అంతస్తు నందు గల షాపు రూము | 2D (S.C) రిజర్వుడు |

**సం/- సి.యం. ఏ.నయీమ్ అహమ్మద్**
**కమీషనర్**
**గుంతకల్లు పురపాలక సంఘం.**



## అందరూ సద్వినియోగం చేసుకుందాం

▸▸ మొదటి పేజీ తరువాయి

రూఫ్ టాప్ కౌంటర్లను అదనపు ఎస్పీలు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా కంపెనీల వారు డెమో నిర్వహించి పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేష్, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి రవిరాం నాయక్, సి.ఐ లు విశ్వనాథ్ చౌదరి ( ట్రాన్స్‌కో), హరినాథ్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఈఈ జెవీ రమేష్, డి.ఈ రామకృష్ణ, ఏ.డి లు శ్రీనివాసులు, చంద్రశేఖర్ జెవి రమేష్, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్, డిపిఓ సూపరింటెండెంట్లు ప్రసాద్ , సావిత్రమ్మ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళిక లక్ష్యాలను... సమర్థవంతంగా అమలు చేయాలి

### - ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : పంచాయతీల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, వాటిని ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు నిర్దేశిత సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఐజయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో రెండో రోజు మంగళవారం వీఆర్వో, ఏఎన్ఎం, మహిళా పోలీస్, సంక్షేమ సహాయకులకు ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఐజయ్య సుస్థిర అభివృద్ధి పై అవగాహన కల్పించారు. రక్షిత తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత అలవరచుకుంటే రోగాలు దరి చేరవని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డి సతీష్ కుమార్, మండల పరిషత్ పరిపాల నాధికారి శంకర్, ఏఎన్ఎం, మహిళా పోలీస్, సంక్షేమ సహాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వైభవంగా కొల్హాపురి మహాలక్ష్మి ఆలయంలో శ్రీ మహాగణపతి విగ్రహ ప్రతిష్ట

### మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి వారిచే ప్రతిష్టా కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : స్థానిక శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాగణపతి ప్రతిష్టా మహోత్సవం, మంగళ వారం వేదోక్తముగా వైభవోపేతముగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ప్రసిద్ధ దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మానవ కళ్యాణానికి, విశ్వశాంతి కొరకు అనేక దేవతా విగ్రహ ప్రతిష్టలు, యజ్ఞ యాగాదులు, హోమాలు, పూజ క్రతువులు, గ్రామ పీడా పరిహార శాంతి పూజలు నిర్వహిస్తున్న మలయాళ పండితుడు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మో హన్ తంత్రి అమృతహస్తాలతో వైభవంగా గణపతి విగ్ర హ ప్రతిష్టా నిర్వహించారు. మంగళవారం బ్రహ్మ ముహూర్తాన ఉదయం 6:30 గంటలకు లక్ష్మి గణపతి హోమము, 7:30 గంటలకు మహాగణపతి విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించి అనంతరం శ్రీ మహాగణపతిని పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# డంప్ "ఢీ" యార్డ్!!



నగరపాలక కౌన్సిల్ సమావేశం



దొంగ సి బిల్లులపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యేని కోరుతున్న కార్పొరేటర్ సైఫుల్లా



డివిజన్లోని సమస్యలు ఒక్కొక్కటిగా వివరిస్తున్న స్వతంత్ర కార్పొరేటర్ శాంతి సుధా

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారులు మారిపోతూ ఉండడంతో తమ డివిజన్ లు అభివృద్ధి చెందడం లేదని, సమస్యలు తారాస్థాయికి చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. అలా సాగిన కౌన్సిల్ సమావేశం ఇక ముగుస్తుందనుకున్న చివరి అర గంటలో మళ్లీ డంప్ యార్డ్‌లోని చెత్త విషయంను సాక్షాత్ ఎమ్మెల్యే నే కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. గుత్తి రోడ్డు డంప్ యార్డ్ లోని చెత్తను ఎప్పుడు క్లియర్ చేస్తున్నారు అని అడగగా అందుకు మేయర్ బదులు సమాధానం ఇచ్చారు. మీరు విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు కదా! ఆ విచారణ తర్వాతే గుత్తి రోడ్డు లోని డంప్ యార్డ్ లో చెత్త శుభ్రం అవుతుందని అన్నారు. అందుకు ఎమ్మెల్యే తనదైన రీతిలో కౌన్సిల్ సమావేశం ముగిసిన వెంటనే మళ్ళీ జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆగిన విచారణ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలా అనుకోకుండా సభ్యుల ఎవరూ ఊహించని విధంగా మేయర్ వర్సెస్ ఎమ్మెల్యేగా అక్కడి కౌన్సిల్ సమావేశం జరిగింది అని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే నగరపాలక ఔట్సోర్సు ఉద్యోగులపై వివక్ష వద్దనీ అందరినీ సమానంగా చూడాలని కార్పొరేటర్ సైఫుల్లా పట్టుపట్టారు. మొత్తం 309 మంది కార్మికులు ఉంటే కేవలం 30 మందిని మాత్రమే ఎందుకు కౌన్సిల్ సమావేశంలోని అజెండాలో జీతాలు పెంచాలని పెట్టారో తెలపాలన్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల సఖ్యతగా ఉన్న కార్మికుల మధ్య చిచ్చు పెట్టడం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఇటీవల మూడు నెలల వ్యవధిలోనే అనంత నగర పాలకలో అత్యధికంగా సి బిల్లులు పెట్టుకుంటున్నారని, ఆ బిల్లుల విషయం ఆర్టిఐ అడిగేంతవరకు కూడా తమకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన చెందాడు.

### అసంతృప్తితో అర్ధాంతరంగా వెళ్లిపోయిన లక్ష్మీ రెడ్డి

కౌన్సిల్ సమావేశంలో కనీసం తనకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా, తమ మాటలను పరిగణలోకి తీసుకోకుండా కో ఆప్షన్ సభ్యుడు అంటే వంటలోని ఓ కరివేపాకుల భావిస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా చెత్త సరిగా తీయడం లేదని, అపరిశుభ్రం తారాస్థాయికి చేరి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, తమ డివిజన్ పరిధిలో చెత్తనే శుభ్రం చేయలేని పాలన ఎందుకు అంటూ కౌన్సిల్ సమావేశం నుండి వెళ్లిపోయారు.

### కుక్కల ఆపరేషన్ లెక్క తప్పిందన్న డిప్యూటీ మేయర్ కొగటం

అనంత నగర పరిధిలో ఎన్ని కుక్కలు పట్టారు, ఎన్ని కుక్కలకు ఆపరేషన్ చేసినట్లు దొంగ లెక్కలు పెట్టారో అన్ని బయటకు రావాలి, ఇందులో అవినీతి చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలి, కుక్కల పేరుతో దోపిడికి గురైన ప్రజాసొమ్ము రికవరీ జరగాల్సిందేనని పట్టుపట్టారు.

### సెంట్రల్ పార్క్ విషయంలో కార్పొరేటర్ వర్సెస్ డిప్యూటీ మేయర్

అనంతపురం నగర బస్టాండ్ సమీపంలో సెంట్రల్ పార్క్ ను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారూ, నాలుగు సార్లు సర్వే చేయించారు ఆ స్థలం సర్వే ఏమైందని, బౌండరీలు ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారని కార్పొరేటర్ బండి నాగమణి సంబంధిత అధికారులను ప్రశ్నించగా ఈ విషయంలో డిప్యూటీ మేయర్ కొగటం మధ్యలో దూరి బదులు సమాధానం ఇచ్చారని తెలిసింది. మీ భర్త మేయర్ గా ఉన్న సమయంలో ఎందుకు సెంట్రల్ పార్క్ స్థలాన్ని బౌండరీలు ఏర్పాటు చేసి రక్షించలేదో తెలియజేయాలని ఆమెను కోరినట్లు తెలిసింది. అయితే ఆమె సైతం అందుకు దీటుగానే సమావేశంలోనే ఫోన్ లైన్ లోనే తన భర్తను ( మాజీ మేయర్ రాగే పరశురాము ను )లైన్ లోకీ తీసుకొని అప్పటి పరిస్థితులు ఆ స్థలం కోర్టులో ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూనే ఇప్పటి పరిస్థితులను డిప్యూటీ మేయర్ కు సైతం అర్థం అయ్యేలా తెలియజేసిందనీ తెలిసింది. పేపర్లో రాసుకొని సమస్యలను ఒక్కొక్కటిగా వివరించిన స్వతంత్ర కార్పొరేటర్ శాంతి సుధా ఎన్నో కౌన్సిల్ సమావేశాల్లో పదేపదే సమస్యలను ఒక్కొక్కటిగా చెప్పుకుంటున్నా పరిష్కారం కాదని భావించిందో ఏమో కానీ ఈసారి కౌన్సిల్ సమావేశానికి స్వతంత్ర కార్పొరేటర్ శాంతి సుధా ఏకంగా ఓ వైట్ పేపర్లో డివిజన్లోని సమస్యలు అన్నింటిని రాసుకొని ఒక్కొక్కటిగా అటు మేయర్ ఎమ్మెల్యేకి ఇటు ఉన్నత అధికారులకు తెలియజేసింది కౌన్సిల్లో ఆమె వ్యవహరించిన తీరుపై పలువురు సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నాది చాలా వెనుకబడిన డివిజన్ ఎన్నిసార్లు మొరపెట్టుకోవాలి మీరే ఒకసారి వచ్చి చూడండి... కార్పొరేటర్ మునిశేఖర్ నగరంలోని 50 డివిజన్లు ఒక ఎత్తు అయితే తన 49వ డివిజన్ చాలా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడ అత్యధికంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉన్నారని, తమ డివిజన్లో సమస్యలు చాలా ఉన్నాయని, చిన్నపాటి వర్షం పడిన వర్షపు నీరు కాలనీనీ ముంచైతే పరిస్థితి తయారైందని తమ డివిజన్ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని పదేపదే కోరుతున్నా తన మాటలు పెడచెవిన పెడుతున్నారని, వీలైతే ఒకసారి ఎమ్మెల్యే కూడా వచ్చి తమ డివిజన్ సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు ఆ కార్పొరేటర్. ఇలా మొదట సాఫీగా జరిగిన చివరికి వాడి వేడిగా నగరపాలక కౌన్సిల్ సమావేశం ముగిసింది.



మేయర్, ఎమ్మెల్యే సమక్షంలోనే రసాభాసగా సాగుతున్న సమావేశపు దృశ్యం



కార్పొరేటర్లు సంయమనం పాటించాలని చెబుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

## చోళసముద్రంలో అన్నమ్మ దేవత చౌడేశ్వరి దేవికి ఘనంగా ఉత్సవ విగ్రహాలు



**లేపాక్షి, మేజర్ న్యూస్** : కష్టాలను తెరిచి పాడి పంటలను పండి ఆరోగ్యా ఐశ్వర్యాలతో మా గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అంటే పెద్ద ఎత్తున అన్నమ్మ చౌడేశ్వరి దేవతల నినాదాలతో ఊరేగింపు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానంద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చోళసముద్రంలో సోమవారం రాత్రి బెంగళూరు గ్రామదేవత చోళసముద్రం గ్రామదేవతలు అన్నమ్మ చౌడేశ్వరిదేవి ఉత్సవ విగ్రహాలను లేపాక్షి ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్ సహకారంతో ఘనంగా ఊరేగింపు చేసారు. రాత్రి 10 గంటలకు ప్రారంభమైన ఉరేగింపు తెల్లవారు 5 గంటల వరకు చేశారు. అమ్మవారులను ప్రత్యేకంగా అలంకరించి విద్యుత్ దీప అలంకరణ, గజమాల పూల అలంకరణతో ఊరేగింపు చేసారు. ఈ సందర్భంగా ప్రసాదాలు, భోజనాలను పంపిణి చేసారు. బుధవారం ఉదయం అన్నమ్మ దేవతకు ప్రత్యేక పూజలు అనంతరం ఒడిబియ్యంతో ఆమెను బెంగళూరుకు సాగనంపుతారు.

## ఘనంగా వైఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు

**- డిసిసి అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి అధ్వర్యంలో కేక్ కటింగ్**

**- వృద్ధులకు బ్రెడ్లు, పలహారములు పంపిణీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు వై. మధు సూధన్ రెడ్డి, చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున వైఎస్ షర్మిల రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల రెడ్డి ప్రజా సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా 3648 కిలోమీటర్ల పైగా పాదయాత్ర చేసిన మహిళా నేత, ఆమె తండ్రి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే పార్టీలో చేరి తిరిగి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో షర్మిలా రెడ్డి నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం జరుగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్, జిల్లా కార్యదర్శి హరి రాయల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జీ కిషోర్ రెడ్డి, నాయకులు ప్రసాద్ రెడ్డి, హాజీ బషీర్ అహ్మద్, మసాలా రవి, కవితక్క, పోలక్క, నూరు, బాబా, లక్ష్మి, వెంగమ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత... అందరి బాధ్యత..

**- జాగ్రత్తలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలి**

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత... అందరి బాధ్యతగా గుర్తుంచుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. అన్ని రకాల వాహనాల చోదకులు జాగ్రత్తలు తీసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, ఓవర్లోడింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 1005 కేసులు నమోదు చేశారు. రూ. 2,42,845/- లు ఫైన్స్ వేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 09 కేసులు నమోదు చేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 50 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు , అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 88 మందిని తనిఖీలు చేసి 09 మందిని పోలీసు స్టేషన్లకు తరలించారు. అంతేకాకుండా... నార్పల పోలీసులు ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ.53,700/- నగదు స్వాధీనం చేసుకున్నారు.

## ఏకపాదంపల్లిలో 'పొలం పిలుస్తోంది'..




తాడిమర్రి , మేజర్ న్యూస్ : మండలంలోని ఏకపాదంపల్లి గ్రామంలో ఎ వో రమాదేవి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆమె వేరుశనగ పంట పొలాలను సందర్శించి, రబీ వేరుశనగలో పాటించవలసిన సస్యరక్షణ చర్యలు మరియు యాజమాన్య పద్ధతులను గూర్చి వివరించడం జరిగింది. వేరుశనగ పంటలో రసంపీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే తద్వారా వైరస్ వ్యాప్తి చెంది మొక్క ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని, దీని కొరకు విత్తే ముందు ఇమిడాక్లొప్రిడ్ పురుగు మందు తో విత్తన శుద్ధి చేయడం వలన నెల రోజుల వరకు వీటిని పంటను ఆశించకుండా చేయవచ్చని సూచించడం జరిగింది. అంతే కాకుండా రబీ పంటల బీమా గురించి వివరించారు అదే విధంగా ప్రభుత్వం నుండి ఎటువంటి సబ్సిడీ పథకాల లబ్ది పొందాలంటే, రబీ పంట నమోదు ప్రక్రియ మొదలైనది కనుక రైతులు తాము వేసిన పంటలను ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో VSA నాగేంద్ర, MPEO విజయ , గ్రామ రైతులు పాల్గొన్నారు .

## సాగునీటి ఎన్నికల్లో గెలిచిన వారిని అభినందించిన ఎమ్మెల్యే



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్ ఎల్ సి సౌత్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ప్రెసిడెంట్ ఎంపికైన గార్లదిన్నె మండలానికి చెందిన చంద్రశేఖర్ నాయుడుని అభినందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. ఈ కార్యక్రమంలో మదిరేపల్లి రమణ, మండల కన్వీనర్ పాండు, దండు శ్రీనివాసులు చౌదరి ఓబులేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ, శిశు మరణాలు అరికట్టాలి

**- డియంహెచ్ఓ డా.ఈ బి .దేవి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన నవంబర్ మాసంలో జిల్లాలో జరిగిన 5 మాతృమరణాలు మరియు 5 శిశు మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని , ముక్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గర్భిణీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీల పట్ల ప్రతేక జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీలకు, తల్లి బిడ్డకు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ సమావేశంలో డి ఐ ఓ డా యుగంధర్ , మత్తు మందు నిపుణులు డా నవీన్ కుమార్ ,చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.శంకర్ నారాయణ. , స్త్రీ వైద్య నిపుణులు డా పార్వతి ,డా శ్రీనివాసులు. డి వి రాజు , సుబ్రమణ్యం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 30 వరకు రబీ పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువు పొడిగింపు

**- జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ**



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :** రబీలో పంటల సాగుచేసి, పంట నమోదు చేసుకున్న రైతులకు బీమా ప్రీమియం చెల్లింపు గడువును ఈనెల 30 వరకు పొడిగించినట్లు, ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలియజేశారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట , చిన్నంపల్లి గ్రామాలలోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయధికారిని ఉమామహేశ్వరమ్మ, డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు యం. రవి మాట్లాడుతూ రబీలో పంటల బీమా ప్రీమియం వరి కు ఎకరాకు రూ. 630, టమోట పంటకు ఎకరాకు రూ.1600, మామిడి కి రూ.1650లు సొమ్మును రైతులు తమ దగ్గరలోని బ్యాంకు,కామన్ సర్వీస్ సెంటర్లలో ,చెల్లించాలని వారు తెలిపారు. ఖరీఫ్ లో సాగుచేసిన కంది పంటలో ఎక్కవుగా మారకమచ్చలపురుగు ఆశిస్తోందని, ఈ తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి నిశితంగా వివరించారు. రైతులు తమ పంట పొలాల్లోని భూసార పరీక్షల ఆధారముగా ఎరువులు వాడాలని తెలిపారు. అరటిలో సిగటోక తెగులు నివారణ చర్యల గురించి తెలియజేసారు. రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ ,పనిముట్లు, స్ప్రేయర్స్ మంజూరు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని రైతులు కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే రైతులకు ట్రాక్టర్ పనిముట్లు కావలసిన రైతులకు మంజూరు చేస్తామని తెలిపారు.

## వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు వై.మధూ సూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం నగరంలోని కమలా నగర్ లో వున్న వృద్ధాశ్రమంలో నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేద వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ వలి ఆధ్వర్యంలో మంగళవారం బ్రెడ్లు, ఫలహారములు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ వలి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుల బిడ్డ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ అధికార, ప్రతి పక్షాలకు తన మాటల తూటాలతో కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న డేరింగ్ లీడర్, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తీసుకుని రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ రెడ్డి, హాజీ బషీర్ ,అహ్మద్, కవితక్క, పోలక్క, నూరు, బాబా, లక్ష్మి, వెంగమ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెవెన్యూ గ్రామ సభను రైతులు సద్వినియోగం చేసుకోండి

నల్లమాడ ,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సభలను నల్లమాడ-1 సచి వాలయంలో పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఈ గ్రామ సభను విజయవంతం చేయాలని తహసీల్దార్ రంగ నాయకులు తెలిపారు. సచివాలయం పరిధిలోని రైతులు భూ సమస్యలు ఉన్నట్లయితే అర్జీలు రూపంలో అందజేసి తమ సమస్యను పరిష్కరించుకోవచ్చు తెలిపారు. అందుకోసం గ్రామ సచివాలయం మన పరిధిలో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని చేసుకోవాలన్నారు.

## తోపుడుబండ్ల వ్యాపారస్తుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో తోపుడుబండ్ల వ్యాపారస్తులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ కమిషనర్ సంగం శ్రీనివాసులుకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ బజార్ నందు చిన్న వ్యాపారస్తులు గత 20, 30 సంవత్సరాలు అక్కడే వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుతున్న వారికి అక్కడే వ్యాపారాలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఏఐటియుసి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, రైతు సంఘం, ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు, తోపుడు బండ్లు చిన్న వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## కంచి సముద్రంలో రెవిన్యూ సదస్సు

లేపాక్షి, మేజర్ న్యూస్ : కంచి సముద్రం గ్రామ పంచాయతీ ఆవరణంలో మంగళవారం మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా పట్టాదారు పుస్తకాలకు 03 దరఖాస్తులు, సర్వేకు 03 దరఖాస్తులు, అడంగల్ కరెక్షన్ 02 దరఖాస్తులు, క్యాస్ట్ సర్టిఫికెట్ కొరకు 03 దరఖాస్తులు మొత్తం మీద 11దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు.



# బయటి ఆహారం హాస్టళ్లలోకి అనుమతించొద్దు

**-రాంపురం గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా**
**-డిశ్చార్జి చేసినా హాస్టల్‌లో**
**వైద్య సిబ్బంది పర్యవేక్షణలోనే ఉంచాలని ఆదేశం**
**-బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖమంత్రి సవితమ్మ**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లోకి బయట ఆహారాన్ని తీసుకుకరానివ్వొద్దని బీసీ సంక్షేమ శాఖాధికారుల, హాస్టల్ సిబ్బందిని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశించారు. సోమవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం రాంపురం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన 13 మంది బాలికలు స్వల్ప అసస్థతకు గురయ్యారు. రాంపురం ప్రాథమిక వైద్యశాలలో ప్రాథమిక చికిత్సలు అందజేసిన మంగళవారం ఉదయం విద్యార్థులను డిశ్చార్జి చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ విద్యార్థినులతోనూ, వైద్యులతోనూ, గురుకుల సిబ్బందితోనూ ఫోన్లో మాట్లాడారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్లే విద్యార్థినులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని మంత్రితో వైద్యులు తెలిపారు. విద్యార్థిలంతా కోలుకున్నారని, వారిని డిశ్చార్జి చేశామని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం హాస్టల్ లోనే విద్యార్థినులు విశ్రాంతి తీసుకుం టున్నట్లు గురుకుల సిబ్బంది తెలిపారు. బాలికలను డిశ్చార్జి చేసినా హాస్టల్ లోనే వైద్యుల పర్యవేక్షలోనే ఉంచాలని, ఎప్పటి కప్పుడు వారి ఆరోగ్య పరిస్థితి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. గురుకుల పాఠశాలల మిగిలిన విద్యార్థినుల పరిస్థితిపైనా మంత్రి ఆరా తీశారు. వారంతా బాగున్నారని, ఆదివారం కావడంతో, హాస్టల్ చుట్టు పక్కల ఉన్న షాపుల నుంచి కూడా ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థినులు తిన్నారని తెలిపారు. అటువంటి వారే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. దీనిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ లోకి బయట ఆహా రం తీసుకురానివ్వొదని ఆదేశించా రు. విద్యార్థినులను ఎట్టి పరిస్థితుల్లోనూ హాస్టల్ నుంచి బయటకు వెళ్లనీయొద్దని మంత్రి ఆదేశాలను జారీ చేశారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జిల్లాలో చలి అధికంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వృద్ధులతోపాటు చిన్న పిల్లలు, ఆస్మా వ్యాధిగ్రస్తులు కూడా పలు ఇబ్బందులకు గురికావడంతో పాటు వైద్యుల సలహాలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరి అన్నీ ఉన్న వ్యక్తులకు వారే అన్ని ఏర్పాటు చేసుకుంటారు. మరి ఏమీ లేని నిరాశ్రయులు అనగా రైల్వేటేషన్, బస్ స్టేషన్, దేవాలయాల వద్ద, వివిధ కళ్యాణ మండపాల వద్ద ఆరుబయట చలికి వణుకుతూ, బ్రతుకు జీవుడా అంటూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అటువంటి నిరాశ్రయులకు పట్టణంలోని గాంధీ నగర్ లో గల శ్రీ సత్య సాయి సేవ సమితి వారు పుట్టపర్తి బాబా ఆశీస్సులతో, దాతల సహాయ సహకారములతో దాదాపు 60 మందికి పైగా దుప్పట్లను పంపిణీ చేశారు. సత్యసాయి సేవా సమితి వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్న సూక్తితో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, పేదలను ఆదుకొనుట, అనాధలకు, నిరాశ్రయులకు భోజనంతోపాటు ఇటువంటి దుప్పట్లు పంపిణీ చేయడం మాకెంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిందని వారు తెలిపారు. అనంతరం అనాధలు నిరాశ్రయులు శ్రీ సత్య సాయి సేవ సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ప్రభుత్వ పెన్షనర్స్ డే

**- అధ్యక్షులు చలపతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో హెూం లో విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవం (పెన్షనర్స్ డే) అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్న రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రెజరీ డిపార్ట్మెంట్ ఏటిఓ పద్మనాభం, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సందీప్, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు శంకరనారాయణ, ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ నిగోల్, కొత్తపేట ఆంధ్ర ప్రగతి బ్యాంకు మేనేజర్ సువర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ పదవి విరమణ తర్వాత మంచి ప్రశాంతతో, మనశ్శాంతితో జీవించినప్పుడే ఆరోగ్యం కుదుటపడుతుందని తెలిపారు. పెన్షన్ల యొక్క సమస్యలను పరిష్కరించుటలో ఐక్యమత్యంగా ఉన్నప్పుడే అన్ని సాధ్యపడుతాయని తెలిపారు. పెన్షనర్ల సమస్యలపై ప్రతినెల నిర్వహించే సమావేశంలో అందరూ తప్పక హాజరై, చర్చించాలని తెలిపారు. బ్యాంకు ద్వారా అవసరమయ్యే సేవలను తప్పక అందిస్తామని తెలిపారు. పెన్షన్ దారులకు ట్రెజరీ కార్యాలయంలో కావలసిన సహాయ సహకారాలను తప్పక అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ విషయంలో అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఏమాత్రం పొరపాటు జరిగిన ధన నష్టం జరుగుతుందని తెలిపారు. మీ బ్యాంకు ఖాతా నెంబర్ కానీ, పాస్వర్డ్ గానీ, ఏటీఎం వివరాలు గానీ తెలపరాదని తెలిపారు. అనంతరం పదిమంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులైన పోతిరెడ్డి, గోవిందరెడ్డి, సరోజినీ, సదాశివరెడ్డి, కంబగిరి, శివయ్య, నాగరాజు, శ్రీనివాసులు, యజ్జన్న, రామిరెడ్డి లను విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్య దర్శి నర్సిరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చెన్నప్ప, కోశాధికారి సుధాకర్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతుల నిర్వహణ ఎంతో సంతృప్తినిచ్చింది

**- శ్రీ కాళహస్తి ఈటిసి వైస్ ప్రిన్సిపాల్, అబ్జర్వర్ రూపారాణి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ తరగతుల నిర్వహణ నాకెంతో సంతోషాన్ని సంతృప్తిని ఇచ్చిందని శ్రీకాళహస్తి ఈటిసి వైస్ ప్రిన్సిపాల్, అబ్జర్వర్ రూపారాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు రెండవ రోజు నిర్వహించబడుతున్న శిక్షణా తరగతులను ఆకస్మికంగా వారు తనిఖీ టీం అంశాలపై శిక్షార్తులను పలు ప్రశ్నలు వేయగా, సరి అయిన సమాధానాలు రావడంతో వారు సంతోషించారు. అంతేకాకుండా ప్రతి అంశముపై వారికి ఎంత మాత్రం అర్థం అయింది అన్న విషయాలపై కూడా ఆరా తీయడంలో సంతృప్తి చెందారు. వచ్చే 2025-26 సంవత్సరం నాటికి మన ధర్మవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నేషనల్ లెవెల్ లో పంచాయితీ అవార్డు పొందడానికి సంకల్పించడం, మీ కృషి ఎంతో స్లాగనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్‌తో పాటు, శిక్షార్తులు తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లి చెక్ డ్యామ్‌కు త్వరలో మరమ్మతులు

**-పరిశీలించిన ఇరిగేషన్ శాఖ అధికారులు**



**బత్తలపల్లి, మేజర్ న్యూస్:** పీఏబీ ఆర్ ద్వారా బత్తలపల్లి చెరువుకు నీరు వస్తున్న నేపథ్యంలో చెరువుకు చెందిన చెక్ డ్యామ్ దెబ్బతినడంతో మరమ్మతులకు ఇరిగేషన్ శాఖ అధికారులు మహేశ్వర్ రెడ్డి,భవ్య పరిశీలించారు.అధి కారులు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం చెక్ డ్యామ్ మరమ్మతులు చేపట్టాలని నిర్ణయిం చారు. త్వరలో చెక్ డాం మరమ్మత్తులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, బత్తల మనోజ్, గుండుసాబ్, సాకే కృష్ణయ్య, యర్రప్ప, చిదంబర్ రెడ్డి, మైకు వన్నూరుప్ప, దూరగమప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోనుగుంట్ల విజయకుమార్ జన్మదిన వేడుకలు



**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల తెదేపా శ్రేణులు**

**బత్తలపల్లి, మేజర్ న్యూస్:** తెదేపా పార్టీ సీనియర్ నాయకుడు గోనుగుంట్ల విజయ కుమార్ 53 వ జన్మదిన వేడుకలు బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ఘనంగా జరిగాయి. మండల తెదేపా నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించిన తల్లి ,తండ్రుల స్పూర్తితో పేద ప్రజలకు సేవ చేస్తూ, పేద ప్రజల బంధుప్రీతి అయ్యారని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమములో కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, నాయకులు బత్తల మనోజ్, ముతవల్లి సులేమాన్, నగేలి నాయుడు, చల్లా పుల్లయ్య, చిత్ర నాగభూషణ, చంద్రశేఖర్, కుంటాల రాము, చిదంబరరెడ్డి, అనంతయ్య, యర్రప్ప, గొర్తి శివయ్య, మందల సదాశివ, బీదల నారాయణస్వామి, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన రామగిరి పోలీస్ సిబ్బంది

**-సన్మానించిన ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు జందార్లు, ఇద్దరు కానిస్టేబుళ్లు బదిలీపై వెళ్లినట్లు ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు. మంగళ వారం బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఎస్ఐ సుధాకర్ యాదవ్ శాలువాతో సన్మానించి వీడ్కోలు సభ్యులు ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్లిన వారిలో రాఘవ జందార్ నల్లమాడకు, వెంకటేశ్వర్లు జందార్ తాడిమర్రి కి ,సూరి కానిస్టేబుల్ ఆమడగూరు కు, ప్రసాద్ పట్నంకు బదిలీ అయినట్టు ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు.

## నేడు రామగిరి వ్యాప్తంగా విద్యుత్ అంతరాయం

**రామగిరి మేజర్ న్యూస్:** నేడు రామగిరి మండల వ్యాప్తంగా విద్యుత్తు అంతరాయం ఉంటుందని , ప్రజలు గమనించాలని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. లెవెన్ నాట్ ఫోర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పాల పరమేశ్ మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు పనులు కారణంగా ఉదయం 10-30 నుంచి మధ్యాహ్నం 2.00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సోలార్ విద్యుత్‌పై అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేడు స్థానిక వాసవి మహల్లో సోలార్ విద్యుత్‌పై నిర్వహించే అవగాహన సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోండని మండల విద్యుత్ శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కోరారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రధాన మంత్రి సూర్యఘర్ సబ్సిడి పతకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ పథకం ద్వారా గృహవినియోగ దారులకు విద్యుత్ బిల్లులు తగ్గే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ పతకం కింద ఒక కిలో వాట్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే వారికి రూ.30వేలు, 2కిలోవాట్‌లు విద్యుత్ ఏర్పాటు చేసుకునే వారికి రూ.60వేలు, 3కిలోవాట్ స్కీం కింద ఏర్పాటు చేసుకునే వారికి రూ.78వేలు ప్రబుత్వం సబ్సిడిగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి విద్యుత్ శాఖాధికారులు హాజరై ప్రజలకు సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండల కేంద్రంలో మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములకు దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సామాజిక సేవకుడు బిజెపి నాయకుడు పరిగి వేణు గోపాలరావు మంగళవారం 300మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఎంతో పవిత్రంగా నియమ నిష్టలతో అయ్యప్ప మాల ధరించి నిత్యం పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులకు ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అన్నదానం మహాదానమని ఈ సందర్భంగా అన్నారు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే మహా పుణ్యకార్యాన్ని చేపట్టి స్వామి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోరా?



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : తాడిమర్రి మండల కేంద్రంలో తాడిమరి పార్నపల్లి , పులివెందుల, దాడి తోట , తిమ్మంపల్లి , పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం, ఎండిఓ కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ప్రభుత్వ ఆసుపత్రి, ఐకెపి కార్యాలయం, ఆర్బి కే కార్యాల యం ,పలు కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి. నిత్యం రద్దీగా వుండే రోడ్డుపై చాలా పెద్ద పొడవైన గుంత పడటంతో వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ద్విచక్ర వాహనదారులైతే పలుమార్లు ఇక్కడ ప్రమాదాలను గురి కావడం జరిగింది. గుంతలు లేకుండా పూర్తి చేయాల్సిందిగా ప్రజలు మండల వాసులు కోరుచున్నారు.

## కల్లుమడిలో రెవెన్యూ సదస్సులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని కల్లుమడి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహాశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులతో కలిగే లాభాలను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. భూ సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రజలు అందించిన ప్రతి ఫిర్యాదు 45 రోజులలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సూపరెంటెండ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ అధికారి మహమ్మద్ జహీర్ అస్లాం, తహాశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నిర్మలా కుమారి, మండల విస్తరణ అధికారి వెంకట లక్ష్మి, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్ పునీత్ కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వర కుమార్,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, ఎంపీటీసీ నల్లప్ప, ఓబిరెడ్డి, అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై అయ్యప్ప దర్శనం

### - మాల దారులకు అన్నదానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండ పై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో మంగళ వారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండవ రోజు అశ్వ వాహనంపై శ్రీ అయ్యప్ప స్వామివారిని భక్తుల దర్శనార్థం పుర వీధుల్లో ఊరేగించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళ వారం 2వరోజు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేకంగా అలంకరించి, అశ్వ వాహనంపై స్వామివారిని ఎం.కొత్తపల్లి, వడ్డివారిపల్లి, ఓడిచెరువు ఎస్సీ,బీసీ, మైనారిటీ కాలనీ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వహించారని గురుస్వామి తెలిపారు. స్వామివారి సన్నిధానంలో అన్నదానం మండల కేంద్రంలోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో మంగళవారం లైన్ మెన్ రామాంజి కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు.

## ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



కదిరి రూరల్, మేజర్ న్యూస్:ఎస్సీ ఎస్టీ బీసీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి సమాన పనికి సమాన వేతనం హెచ్ఆర్ పాలసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని జీవి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ కోరారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, తమ సమస్యలు నెరవేర్చాలని 31 రోజులుగా సమ్మె చేస్తున్నారని సమ్మె కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని వారి సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు విద్యను బోధించేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### మా కుల వృత్తి మాకే సొంతం..

# నాయి బ్రాహ్మణుల ర్యాలీ

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కుల వృత్తి మాదే కుల వృత్తి మీద హక్కు మాదే అనే నినాదంతో నాయి బ్రాహ్మణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి వినతి పత్రం అందజేసి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం పట్టణం నందు కులం మనది బలం మనది ఏకమైతే జయం మన దే అనే నినాదంతో క్షోరవృత్తి మాదే వృత్తి మీద హక్కు మాదే అనే నినాదాలతో హిందూపూర్ క్రాసింగ్ మున్సిపల్ ఆఫీస్, టవర్ క్లాక్, కాలేజీ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. వందల సంవత్సరాల నుండి కుల వృత్తి మనకు మరవకు అనే సిద్ధాంతంతో కుల వృత్తిలో మా తాతలు తండ్రులు మేము మా పిల్లలు ఈ వృత్తినే నమ్ముకుని చిన్నచిన్న షాపులు పెట్టుకొని బతుకుతు న్నాం. కన్నతల్లి లాంటి మా వృత్తిలోకి ఇతరులు ప్రవేశించి ఈ వృత్తిని హైజాక్ చేయాలని చూ స్తున్నారని,కార్పొరేట్ సెలూన్ల పేరుతో హంగు ఆర్భాటాలతో ప్రజలకు మోసం చేయాలని చూస్తున్నారు. కనుక ఏదైతే షాప్ ఏర్పాటు చేస్తున్నారు ఆ షాపును వెంటనే మూసి వేయించాలని మా యొక్క జీవనాధారమైన మా కులవృత్తిలోకి ఇతరులు




ప్రవేశించకుండా చూడాలని ఈ వృత్తిని నమ్ముకుని పట్టణం నందు దాదాపు 800 కుటుంబాలకు జీవిస్తున్న 3000 మంది పరోక్షంగా ప్రత్యక్షంగా జీవన భృతి తో కొనసాగిస్తున్నామని మా కడుపు కొట్టొద్దు కోరారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్ కార్యాచరణ తీసుకొని శాంతియుత మార్గంలో పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి, నరసింహ స్వామిని దర్శించుకున్న సీడబ్ల్యూసి మెంబర్ రఘువీర రెడ్డి దంపతులు..

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన జిల్లెడగుంట ఆంజనేయ స్వామి , భక్తరపల్లి నరసింహ స్వామి వారిని సీడబ్ల్యూ సి సభ్యులు మరియు మాజీ మంత్రి రఘువీరారెడ్డి కుటుంభ సమేతంగా మంగళవారం స్వామి వారిని దర్శించుకున్నారు. తొలుతగా ఆయనకు ఆలయ కమిటీ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ అధికారులు రఘు వీరారెడ్డి దంపతులకు పూల మాలలు వేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా స్వామి వారికి ఆయన ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజాకార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాధాలను అర్చకులు వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధికారులు,



నరసింహమూర్తి, ప్రభాకర్ రెడ్డి, బయప్ప రెడ్డి,పాల్గొన్నారు.

## రెడ్డివారిపల్లిలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డివారిపల్లి, రెడ్డివారి పల్లి తండాలలో మంగళవారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం వల్ల కలిగే లాభాల గురించి వివరించడంతో మన కుటుంబాలకు మంచి జరుగుతుం దని తెలుసుకున్న వారం దరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి టిడిపి సభ్యత్వం తీసుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు వెదురుశేఖర్ రెడ్డి, వెంకటప్ప దేశాయ్ హరినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగేం ద్రప్రసాద్ టిడిపి జిల్లా బీసీ సెల్ ఉపా ధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, రవీంద్ర నాయక్, భాస్కర్ నాయక్, మునియప్ప, వెంకటరమణ, సూర్య నారాయణ, శివన్న, రాజునాయక్, శకుం తలమ్మ, రాజేశ్వరమ్మ, రమణమ్మ, శ్రావణి, అజయ్ కుమార్, హరి పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు శిక్షణ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిష త్ కార్యాలయంలో ఎంపీడీవో రఘు నాథ్ గుప్తా ఆధ్వ ర్యంలో మంగళవారం గ్రామ సచివాలయ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికలు రూ పొందిస్తుందని, 9 అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీలకు మంగళకర విద్యార్థి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థలలో బీకాం చదువుతున్న సాయికుమార్ అనే విద్యార్థి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారు. కేరళలోని తిరునంతపురం లోని యూనివర్సిటీ ఆఫ్ కేరళ జరగబోవు పోటీలలో ఈ విద్యార్థి ఎస్కే యూనివర్సిటీ జట్టు తరఫున ఆడనున్నారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల మంగళకర విద్య సంస్థల మేనేజింగ్ ట్రస్టీ, కే సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, ఏవో జై చంద్ర రెడ్డి, మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు పిడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు.

## తెలంగాణ మద్యం పట్టివేత



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణ పోలీసులు మంగళవారం తెలంగాణ మద్యాన్ని పట్టుబడ్డారు. పోలీసుల వివరాల మేరకు పట్టణ పరిధిలో సిఐ సాయి ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా కారు లో ముగ్గురు వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం నుండి 1 లక్ష44 వేలు విలువగల 48 బ్లాక్ డాగ్ ఫుల్ బాటిల్ అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 48 బాటిల్, కారు స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల క్లయిమ్స్‌పై కలెక్టర్ సూపర్ చెక్



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని 6వ రోడ్డు, ఆర్మీ నగర్, ఎంజి కాలనీలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఎన్నికల క్లయిమ్స్ పై సూపర్ చెక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఎన్నికలలో ఫామ్ 6, 7, 8 క్లయిమ్స్ కు సంబంధించి డిస్పోజ్ అయిన క్లయిమ్స్ లను జిల్లా కలెక్టర్ స్వయంగా సూపర్ చెక్ చేశారు. ఆయా క్లయిమ్స్ కింద అర్జీ పెట్టుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి బిఎల్ఓలు ఇంటి వద్దకు వచ్చారా, మీకు ఓటు ఎక్కడ కావాలని అడిగారు, తదితర వివరాలు ఆరా తీశారు. అర్జీ పెట్టుకున్న వారు ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే వీడియో ఫోన్ కాల్ ద్వారా వారితో మాట్లాడి జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫామ్ 6 క్లయిమ్ కి సంబం ధించి ఆర్మీ నగర్ లో, ఫామ్ 7కు సంబంధించి 6వ రోడ్డులో, ఫామ్ 8 క్లయిమ్ కి సంబంధించి ఎంజి కాలనీలో ర్యాండమ్ గా జిల్లా కలెక్టర్ సూపర్ చెక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# భృగుతీర్థం సుందరంగా తీర్చిదిద్దాలి

- స్వామివారి బ్రహ్మోత్సవాలకు కోనేరు అందుబాటులోకి తీసుకురావాలి.. అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం
- అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామికి భృగుతీర్థంతో పాటు తిరువీధుల అభివృద్ధిపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే మంగళవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షణాధికారి, ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి. నరసింహాచార్యులతో కలిసి భృగుతీర్థంను పరిశీలించారు. గత పాలకుల వల్ల కోనేరు భక్తులకు కోనేరు స్నామాచరించే పరిస్థితి కరువైందని,వచ్చే బ్రహ్మోత్సవాలకు కోనేరు అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తిరుమాఢ వీధులలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, ఆలయ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, టిడిపి పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, బీజేపీ రాష్ట్ర నాయకులు తలుపుల గంగాధర్‌తో పాటు ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# హిందువులందరూ సంఘటితం కావాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కులమతాలకు అతీతంగా హిందువులందరూ హైందవ జాతి కోసం పోరాడాలని విశ్వహిందూ పరిషత్ లక్ష్మణ్ పిలుపు చ్చారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశాన్ని నిర్వహించారు. నగరంలోని పాతూరు నందుగల అమ్మవారి శాలలో విశ్వహిందూ పరిషత్ ప్రచారక్ వి లక్ష్మణ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, చిన్మయ మిషన్ ఆత్మవిదానంద, పాతవూరు ఆలయ ధర్మకర్త పిన్ని నాగరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హైందవ జాతిలో కులాల పేరుతో వేరువేరుగా ఉండడం వల్లనే అన్యమతస్తులు హైందవ జాతిని కించపరుస్తున్నాయి. కుల మతాలకు అతీతంగా అందరూ ఒకే తాటి పై నిలబడినప్పుడు ఎవరు హైందవ సంప్రదాయాలను వేలెత్తి చూపరు. హిందూ దేవాలయాలలో దేవాలయ శాఖ ఆధిపత్యం తగ్గించాలి. దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. జనవరిలో విజయవాడలో నిర్వహించే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారా వానికి అర్చకులు, పండితులు ఆలయ ధర్మకర్తలు, హిందూ భక్తులు హిందువులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహకార్యదర్శి వెంకట రమణ బాబు, విశ్వనాథ రెడ్డి, కిశోరనాయుడు హిమాకర్ జగదీశ్, వీరాంజనేయులు, హిందూ చైతన్య వేదిక విశ్వేశ్వర రెడ్డి, శబరి వరప్రసాద్ పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు



నల్లమాడ, మేజర్ న్యూస్: ఐదో రాష్ట్రస్థాయి జంపు రోప్ ఛాంపియన్షిప్ విజేతలకు మంగళవారం మండలంలోని ఎస్టీ ఆశ్రమ గిరిజన పాఠశాలలో జిల్లా అధికారి మోహన్ రావు ఆధ్వర్యంలో విజేతలకు పాఠశాల ఉపాధ్యాయులు వార్డెన్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నే విజేతలతో జిల్లా అధికారి మోహన్ రావు, మండల విద్యాశాఖ రెండవ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడమే కాకుండా విద్య లో ఉత్తమ మార్కులు కూడా సాధించి పాఠశాలలో కన్న తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చాంపియన్షిప్ పొందిన విద్యార్థులకు బంగారు పతకాలతో వారిని అభినందించి సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్, హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ఏఆర్ పోలీసులకు ఫైరింగ్ ప్రాక్టీస్

- మొబలైజేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్..
- వృత్తి నైపుణ్యం పెంచుకుందామని ఏ.ఆర్ అదనపు ఎస్పీ, ఏ.ఆర్ డీఎస్పీలు పిలుపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ పోలీసులకు ఈరోజు ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా పర్యవేక్షణ, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం మండలం మన్నీల రేంజ్ లో ఏ.ఆర్ పోలీసులకు వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేపట్టారు. మొబలైజేషన్ లో భాగంగా వార్షిక ఫైరింగ్ లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం పెంచుకుందామని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రెడ్డెప్పరెడ్డి, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల వాహన తనిఖీలు : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా మంగళవారం విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు రోడ్డు భద్రతలో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే చోదకులకు జరిమానాలు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని తనిఖీలు చేసిన పోలీసులు అంతేకాకుండా అక్రమ మద్యం, గంజాయి, తదితరాల నియంత్రణల కోసం క్షుణ్ణంగా చెకింగులు ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్ నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా మరియు పెట్రోలింగ్ లు ముమ్మరంగా చేపట్టిన పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎటువంటి సంఘటనలు తలెత్తకుండా భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టారు.

## కాల్ లెటర్ అందిన అభ్యర్థులు కంప్యూటర్ నైపుణ్య పరీక్షకు హాజరు కావాలి

అనంతపురం రూరల్ మేజర్ , న్యూస్ : జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగంగా నడపబడుతున్న బాల సదన్ లో స్టోర్ కీపర్ అకౌంటెంట్ (1) పోస్ట్ కి ఒప్పంద ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులకు కంప్యూటర్ నైపుణ్య పరీక్షను ఈనెల 19 ఉదయం 10 గంటలకు జేఎన్టీయూ కాలేజ్ , సెంట్రల్ కంప్యూటర్ సెంటర్, ఎల్లోరా బాయ్స్ హాస్టల్ పక్కన నిర్వహిస్తున్నట్లు మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిని వనజ అక్కమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాల్ లెటర్ అందిన అభ్యర్థులు 19న ఉదయం తొమ్మిది గంటలకు పైన తెలిపిన అడ్రెస్ కు హాజరు కావాలని ఆమె తెలిపారు.

# సాగు రైతులకు భూములు కేటాయించండి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని భూమి లేని నిరుపేదలు, ప్రభుత్వ భూముల సాగు దారు రైతులకు పందిపర్తి పొలం సర్వే నంబర్ 384, సోమందేపల్లి పొలం సర్వే నంబర్ 744లలో సాగుభూములు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు నందు పెద్ద ఎత్తున వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. మంగళవారం మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ తహశీల్దార్ రెడ్డి శేఖర్, ఆర్ ఐ, విఆర్ఓతో పాటు, మండల కన్వీనర్ సిద్ధి లింగప్ప, టౌన్ ప్రెసిడెంట్ వడ్డే సూరి, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజల నుండి స్పందన లభించింది. సదస్సులో నక్కల గుట్ట కాలనీలో పునాదులు నిర్మించుకుని ఇళ్ళు నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేదలు ఇళ్లను ప్రభుత్వం నిర్మించాలని కోరారు. అదేవిధంగా సోమందేపల్లి గ్రామ దళితులకు స్మశాన వాటికకు సర్వే నంబర్ 7నందు మూడు ఎకరాల భూమిని కేటాయించి సరిహద్దులు , కాంపౌండ్ వాల్ నీటి సౌకర్యం కల్పించాలని, మరియు సోమందేపల్లి బస్టాండ్ నందు నిరుపయోగంగా ఉన్న సామూహిక మరుగుదొడ్లను ప్రయాణికుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అంతేగాక



మండల కేంద్రంలో పలువంకలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని వాటిని పరిరక్షించి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు బెస్త కిష్టప్ప, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశులు, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు రంగప్ప, గంగరాజు, ఆవాజ్ మండల అధ్యక్షులు మాబు, కళ్ళు గీత కార్మిక సంఘం మండల నాయకులు రామకృష్ణ, లబ్ధిదారులు వరలక్ష్మి, రామాంజనమ్మ, ముంతాజ్, మహేష్, జయమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే జిల్లా - ఒకే ఉత్పత్తియే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**- ఢిల్లీ నిపుణులు ఆర్షితిగుప్తా, జాస్మిన్ కౌర్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఒకే జిల్లా – ఒకే ఉత్పత్తియే కేంద్ర ప్రభుత్వము యొక్క లక్ష్యము అని ఢిల్లీ నిపుణులు అర్చిథి గుప్తా, జాస్మైన్ కౌర్ తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టుచీరలకు అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే ధర్మవరంలో చీరల నిర్వహణ, తయారీపై పట్టణంలో ఈ నిపుణుల కమిటీ పరిశీలన చేయడం జరిగింది. తదుపరి పట్టు గ్రుడ్డు నుంచి పట్టుచీర తయారీ వరకు అన్ని దశలను వారికి చేనేత తయారీదారులు చూపించి, వాటిని విశదీకరించడం జరిగింది. మొత్తం మీద వారి పరిశీలనలో ధర్మవరం పట్టుచీరలకు అవార్డు వచ్చే



అవకాశాలు గల సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడీ. రామకృష్ణ, డివో. రమణ రెడ్డి, శీనా నాయక్, సిరికల్చర్ అధికారులు, డిజైనర్ నాగరాజు, బిజెపి నాయకులు జింక చంద్రశేఖర్, చేనేత కార్మికులు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ల ఆవిష్కరణ

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్ర రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించే పదవ తరగతి మోడల్ పేపర్లను మండల రిసోర్స్ సెంటర్ , ధర్మవరం నందు మండల విద్యాధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డితో కలసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు గారు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మోడల్ పేపర్ల ప్రచురణ నిర్వహిస్తున్నదని, మోడల్ పేపర్ల రూపకల్పనలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూపొందించబడి అతి తక్కువ ధరకు తెలుగు ,ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు ఉండే విధంగా, 100 రోజుల ప్రణాళికకు అనుకూలంగా తయారుచేసి అందించడం జరుగుతున్నదని తెలిపారు.

ఈ మోడల్ పేపర్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడటంతో పాటు మంచి ఉత్తీర్ణత సాధించగలిగే సత్తా, ధైర్యం వస్తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్ నుంచి ప్రతి ఏడాది 70 నుంచి 80 మార్కుల ప్రశ్నలు వస్తున్నాయని, ఈ మోడల్ పేపర్ గ్రామీణ విద్యార్థుల శ్రేయస్సుకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. మునిసిపల్ బాలికోన్నత పాఠశాల, కొత్తపేట ప్రధానోపాధ్యాయురాలు మేరి వరకుమారి మాట్లాడుతూ గత సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో యుటిఎఫ్ రూపొందించిన మోడల్ పేపర్లలోని ప్రశ్నలు 80 శాతము పైగా వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎంతో చక్కగా పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ ఏడాది కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించుటకు ఈ మోడల్ పేపర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం పట్టణ శాఖ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, సాయి గణేష్, సీనియర్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, లతా దేవి, నాగేంద్రమ్మ, వీరనారాయణమ్మ, విజయలక్ష్మి, రామాంజనేయులు, మోహద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇంటి నిర్మాణాన్ని తక్షణం ఆపాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నక్కలగుట్ట (చౌడేశ్వరి కాలనీ) లో సచివాలయం కి గల రోడ్డు ను అక్రమంగా, దౌర్జన్యంగా వైసీపీ మండల సచివాలయ కన్వీనర్, మండల మైనారిటీ సెల్ నాయకుడు ఇమావలి రోడ్డు కు అడ్డంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. కాలనీ వాసులకు రాక పోక లకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నక్కలగుట్ట చౌడేశ్వరి కాలనీ వాసుల సమస్యను అధికారుల దృష్టికి తీసు కొస్తున్నాము, తక్షణమే అక్రమ నిర్మాణంపై సచివాలయానికి, అలాగే హిందూ దేవాల యాలు అయినటువంటి నాగులకట్టకు, అభయ ఆంజనేయ స్వామి దేవాలయానికి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా, అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని రోడ్డు స్థలాన్ని కాపాడాలని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సులో అర్జీ ఇవ్వడం జరిగింది. 11 కెవి విద్యుత్ లైన్ కింద అక్రమంగా నిర్మిస్తున్న వ్యక్తులపై తక్షణం తమరు వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.




# అన్యాక్రాంతం అయిన వంకను పరిరక్షించండి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 763, 761, 762, 771, 773 గల వంక పూర్వం నుండి అక్కమ్మ గారి కొండ మీద గుండా వర్షపు నీరు దగ్గు ప్రాంతానికి వచ్చి ఆమిదాలకుంట కొండ రిజర్వా ఫారెస్ట్ గుండా గోనిపేట మీదగా వర్షపు నీరు ముందుకు సాగుతూ ఉండేదని అయితే శిరిడి నగర్ వాసులు కొంతమంది ఆ వంకకు అడ్డముగా ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు నిర్మించారని వీటిపై విచారణ జరిపించి వెంటనే ఆ నిర్మాణాలను తొలగించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని షిరిడి కాలనీవాసులు గ్రామ సభలో అధికారులకు సమస్యలపై కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా తమ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు చిన్నచిన్న వర్షాలకి రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వీటన్నిటిని గుర్తించి వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు ఇందులో గంగాధర్, రాధమ్మ, నాగరాజు, భాగ్యలక్ష్మి, బాలకృష్ణ, ఓబులమ్మ, వెంకట్, హర్ష, అరుణ్ కుమార్, బాబు, రమేష్, కేశవరెడ్డి, నరేష్, త్రివేణి, మద్దిలేటి, గణేష్ తదితరులు ఉన్నారు.

# ఆటోను ఢీకొన్న బస్సు

**-ఒకరికి తీవ్ర గాయాలు**

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని రాఘవంపల్లి బస్ స్టాఫ్ సమీపంలో... మంగళవారం ఆటోను బస్సు ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని రాఘవంపల్లి నుంచి బత్తలపల్లికి అటో వస్తోంది. ఇదే సమయంలో అనంతపురం నుంచి బత్తలపల్లి వైపు వస్తున్న బస్సు ఆటోను ఢీ కొంది ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ నరసింహులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తనటించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. ఈ సమయంలో ఆటోలో ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తాం

**- ఏఐఎఫ్డిఎస్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తామని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర కన్వీనర్ డక్క కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని శ్రీనివాస జూనియర్ కాలేజ్ అండ్ డిగ్రీ కాలేజీలో విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ ఆధ్వర్యంలో నూతన శ్రీ సత్య సాయి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా సంతోష్, కార్యదర్శిగా సాయినాథ్ రెడ్డి, కోశాధికారిగా చరణ్, ఉపాధ్యక్షులుగా అశోక్, సహాయ కార్యదర్శిగా గంగాధర్ తో పాటు 8 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర కన్వీనర్ డక్కా కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం పేద పొడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందని ద్రాక్ష పండులా చేస్తూందని వారు మండిపడ్డారు. విద్యార్థులను బానిసలుగా మార్చి వేయడం కోసమే కేవలం కొన్ని ధనిక వర్గాల కోసమే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలోని విద్యార్థులకు అతి పెద్ద ప్రమాదం ముంచుకొస్తోందని, వెంటనే విద్యార్థులంతా ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుపుతూ నూతన విద్యా విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగులో ఉన్న ఫీజు రియబర్స్మెంట్లు, స్కాలర్షిప్లు, తక్షణమే విడుదల చేస్తూ జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వండి

## - పెన్షన్ దారులకు మీ సేవలు అమోఘం - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : సమాజంలో ఆర్థిక సంబందాలకన్నా.. మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారంపట్టణంలోని ఎన్‌జీఓ హెూం నందు కదిరి పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌తో పాటు ఆర్డీఓ ఎస్ఎస్ఎన్ శర్మ హాజరయ్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా వారు ఘన స్వాగతం పలికారు. మారిన ఆర్థిక పరిస్థితులు, కొత్త జీవనం, కొత్త బాధ్యతలు మీకు ఉంటాయని తెలిపారు. అలాంటి బాధ్యతలు ఉన్నా మీరు పెన్షన్ దారులకు చేస్తున్న సేవ, వారి సమస్యల పరిష్కారం చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియడారు. పట్టణంలో హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరగా స్మశానవాటికకు ఎకరా స్థలం కేటాయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపాఉ. కార్యక్రమం



అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆత్మారెడ్డి, ఎనీజీవో సంఘం అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, కమిటి సభ్యులు, పెన్షన్ దారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిస్కారం అవుతాయని ఎంపీపీ రమణా రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యస్. మొలకల పల్లి పంచాయతీ లో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రేవ్యూన్యూ సదస్సుకు విచ్చేసారు.సమస్య పరిష్కారాలకు చక్కటి వేదిక ఈ సదస్సులు అన్నారు. ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో ప్రజలకు చేరువలో న్యాయమైన ప్రజా సమస్య భూ సమస్య, అటవీ,%అ%దేవాదాయ భూములు పై ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి వేదిక న్నారు. తశిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల నిర్వహణ ముఖ్య ఉద్దేశం తమ గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న,రహదారులు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారులు అక్రమణలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రజలకు చెరువులో నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులు యందు తమ సమ స్యలును అర్జీ రూపంలో తమకు అందిస్తే ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు న్యాయ పరిష్కారం కు కృషి చేస్తామన్నారు. మండల సర్వేధికారిని చందన మాట్లాడుతూ



గ్రామంలో విస్తరించి ఉన్న ప్రభుత్వ భూములు, వాటి విస్తీర్ణం, సర్వే సమ యంలో ప్రజలకు అవగాహన కల్పిం చారు. ప్రజలకు తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎటువంటి సమస్యలు ఉన్న సంప్రదించాలని సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల ఆదేశాలు కృషి చేస్తామన్నారు. టిడిపి నాయకులు చెవిటి శ్రీనివాసులు రెడ్డి, చెవిటి చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, కార్యదర్శి శారద రెడ్డి, వీఆర్వో ముబారక్, సర్వేయర్లు బాబా, హరీష్ లతో పాటు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని కౌన్సిల్ తీర్మానం హర్షనీయం

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపిన సిఐటియు నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 309 మంది ఔట్సోర్సింగ్ కార్మికులకు జీవో నెం.36 ప్రకారం వేతనాలు పెంచడానికి మంగళవారం జరిగిన అనంత నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పంపడంపై సిఐటియు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సిఐటియు నాయకులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాదు, మేయర్, డిప్యూటీ మేయర్ , నగరంలోని 50 డివిజన్లో కార్పొరేటర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో సిఐటియు నాయకులు మర్యాదపూర్వక కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇంజనీరింగ్ విభాగం నాయకులు విఎస్ రాయుడు, మల్లికార్జున, సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం, ఒకటవ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, రెండవ పట్టణ కార్యదర్శి ముర్తుజ, నగర అధ్యక్షులు ఎం ఓబుల్ పతి, ప్రధాన కార్యదర్శి కే మురళీమోహన్, కోశాధికారి ఏం పోతులయ్య, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.



## కస్తూరిబా విద్యార్థినులకు

# స్టడీ మెటీరియల్ అందజేత

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని గట్ల వద్దనున్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు



40 మందికి దాత చలపతి (పులివెందుల ఉపాధ్యాయులు) సహకారంతో యుటిఎఫ్ నాయకులు స్టడీ మెటీరియల్ అందజేశారు. మరో 90 రోజుల్లో విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయని, పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధనకు గాను స్టడీ మెటీరియల్ ఉపయోగప డుతుందని తెలియజేశారు. విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ అంద జేసిన దాతకు యుటిఎఫ్ నాయకులు, విద్యార్థిను లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివా ౨లు, జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు ఆజం భాష మల్లికార్జున, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల ప్రజా పరిషత్ కార్యాల యం లో ఎంపీడీవో రామా రావు చైల్డ్ డెవలప్మెం ట్ అధికా రిని నాగమల్లేశ్వరి ఆధ్వ ర్యంలో బాల్య వివాహా



ల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు అనంతరం చైల్డ్ డెవలప్మెంట్ అధికారి నాగమల్లేశ్వరి బాల్య వివాహాల నిర్మూలన పై విడుదల చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సనక్క తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తపోవనం సమీపంలో రిలయన్స్ పెట్రోల్ పంప్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు అక్కడికక్క డే మృతి చెందాడు. స్థానికులు ట్రాఫిక్ పోలీ సులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నా యి. నగరం శివారులోని పిల్లిగుండ్ల కాలనీకి చెందిన అబ్దుల్ (14) అనే యువకుడు ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా వచ్చిన మరో ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొనడంతో అబ్దుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహనంలో వస్తున్న పవన్ కుమార్ స్వ ల్ప గాయాలయ్యాయి. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. తీవ్రంగా గాయపడిన యువకుడిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలను అందించారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇలా వెలుగుతూనే ఉండాలా..?



తాడిమర్రి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు రోడ్డు ఇరువైపులా వీధిలైట్లు ఏర్పాటు చేశారు అయితే వీటిని ఏర్పాటు చేసినది మొదలు ఇప్పటివరకు వీటిని పగలు రాత్రి అనక వెలుగుతూనే ఉన్నాయి. అయితే వీటిని పగలు ఆర్పి వేసి మరియు సాయంకాల సమయాన ఆన్ చేసే వారు కరువయ్యారు కావున వీటికి నియంత్రికలు ఏర్పాటు చేసి ఆన్ ఆఫ్ సౌకర్యం కల్పించి , వాటిని సమయానికి ఆన్ %డ% ఆఫ్ చేసేలా చూడాలి అని గ్రామ ప్రజలు కోరుచున్నారు

# నేడు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

## - జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరం వద్ద ప్రీ క్రిస్మస్ వేడుక లు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోనే అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి, కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, నుండి పాస్టర్లు అందరు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలకు విచ్చేసిన పాస్టర్స్ కుటుంబాలకు, పేద ప్రజలకు 500 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, వస్త్రాలు, కానుక పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా దేవుని సేవకులు గాడ్లి, రాజకీయ నాయకులు, క్రైస్తవ సంఘ నాయకులు, విశ్వాసులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఆయన తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో ఒకరు మృతి

పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం హైవేలో నేతులపల్లి బస్టాండ్ సమీపంలో శాసన కోట గ్రామానికి చెందిన ఉప్పర నవీన్ కుమార్(19)ని బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్ఐ రంగుడు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం శాసనకోట గ్రామానికి చెందిన ఉప్పర నవీన్ కుమార్ అయ్యప్ప మాల ధరించి పూజ ముగించుకొని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బొలెరో వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి రాజప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు

## స్టడీ మెటీరియల్ మోడల్ పేపర్లను ఆవిష్కరించిన యుటిఎఫ్ నాయకులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించాలన్న ఉద్దేశంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం మండల అధ్యక్ష, కార్యదర్శి, జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు బృందం స్టడీ మెటీరియల్లు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడు జనార్ధన్ యుటిఎఫ్ వారు ముద్రించిన స్టడీ మెటీరియల్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు మనోహర, బాలాజీ నాయక్ , తంగేడు గుంట ఉపాధ్యాయులు కరీముల్లా, సుధాకర్ రెడ్డి ,మనోహర్, శ్రీనివాస్ నాయక్, శివశంకర్, ఎల్లప్ప, జనార్ధన్ ,లక్ష్మీదేవి, చంద్రకళ, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

# చోళ సముద్రంలో అన్నమ్మ దేవి ఊరేగింపు





హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని లేపాక్షి మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో సోమవారం రాత్రి బెంగళూరు గ్రామ దేవత అన్నమ్మ దేవి, చౌడేశ్వరి అమ్మవార్లను గ్రామంలో భక్తజన సందోహం మధ్యన భజన సంకీర్తనల నడవ అంగరంగ వైభవంగా ఊరేగించారు. లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో అన్నమ్మ దేవిని బెంగళూరు నుండి చోళసముద్రం గ్రామానికి తీసుకువచ్చారు. గత రెండు రోజులుగా గ్రామంలో చౌడేశ్వరి దేవితో పాటు అన్నమ్మ మాతకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగానే రాత్రి ఇద్దరు దేవతామూర్తులను భక్తజన సందోహం మధ్యన చౌడేశ్వరి దేవి ఆలయం నుండి చోళ సముద్రం గ్రామ వీధుల గుండా ఊరేగించి చౌడేశ్వరి ఆలయానికి తీసుకురావడం జరిగింది. ఈ ఊరేగింపు సమయంలో తప్పెట్లు, డప్పులు, భజన సంకీర్తనలు పాడుతూ ఊరేగింపు కొనసాగింది. యువత కేరింతలు కొడుతూ, నాట్యాలు చేస్తూ ముందుకు సాగారు. రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు అమ్మవార్లను గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కరణం రమానందన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో భక్తి తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. లేపాక్షి వీరభద్ర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. పూజా కార్యక్రమాలు ప్రజల్లో ప్రశాంతతను నింపడంతో పాటు సమాజం శాంతియుతంగా మారేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం గ్రామస్తులతోపాటు మండల పరిధి లోని భక్తులు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం అమ్మవారికి విశేష పూజల నిర్వహించి, ఒడి బియ్యం, పసుపు కుంకుమ, చీర సారెలను సమర్పించి అనంతరం భక్తిశ్రద్ధలతో సవినయంగా బెంగళూరుకు అమ్మవారిని సాగనంపడం జరుగుతుందని కరణం రమా నందన్ తెలియజేశారు.




## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు..

తాడిమర్రి మేజర్ , న్యూస్ : మండల పరిధిలోని కొండమ నాయుడు పాలెం గ్రామంలో మంగళ వారం నాడు రెవిన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తాసి ల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు వారి సమస్యలను అర్జీ రూపంలో అందించారని వాటిని సాధ్యమై నంత వేగంగా పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం ఆస్తుల పరిరక్షణ చంద్రబాబుతోనే సాధ్యం

రాయదుర్గం, మేజర్ న్యూస్: మైనారిటీ యువ నాయకుడు బి ఎం నాదే ఆలీ ముస్లింల ఆస్తుల పరిరక్షణ సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని మైనారిటీ యువ నాయకుడు బీఎం



నాదే అలి అన్నారు. స్థానిక తన స్వగృహంలో మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడారు. వక్ఫ్ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో ఉన్న బోర్డు సభ్యులను మాత్రమే రద్దు చేస్తూ వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు జీవో 47 రద్దు చేశారని తెలిపారు. నూతన వక్ఫ్ బోర్డులను నియమిస్తూ ఆస్తులు కాపాడేందుకే చైర్మన్ లను ఎంపిక చేస్తున్నారన్నారు. ముస్లిం మైనారిటీల పేదరిక నిర్మూలన కై ఆయన అవిరళ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చైర్మన్ల ను నియమించకుండా వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం మైనారిటీలకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు గారు మసీదుల నిర్మాణాలు, మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడంతో పాటు మౌలానా, ఇమాం లకు వేతనాలు పెంచారని కొనియాడారు. అంతే కాకుండా రంజాన్ తోఫా, షాదిమహల్ నిర్మాణాలు , విదేశీ విద్య వంటి పథకాలతో మైనారిటీ పేదరిక నిర్మూలనకు కి కృషి చేయడం అభినందనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా ముస్లిం ,మైనారిటీ లకు అన్ని విధాలా అండగా ఉంటారని బి. ఏం. నాదేఆలీ తెలియజేశారు.

## జయరామిరెడ్డికి పితృవియోగం..

### కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసి వరుణ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయ రాం రెడ్డి కి పితృవియోగం కలిగింది.



ఆయన తండ్రి రెడ్డివారి రంగారెడ్డి మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి వెళ్లి జయరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగారెడ్డి పార్తివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శి కుమ్మరి మురళి, సికేపల్లి మండల అధ్యక్షులు క్రాంతి కుమార్, నాయకులు హిదాయత్, ఉదయ్, వంశీ పాల్గొన్నారు.

## ఆరోపణలు నిరూపించకపోతే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై పరువు నష్టం దావా కేసు వేస్తా...

### – రమావత్ చందు నాయక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తన పై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించని పక్షంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ టీచర్లపై పరువు నష్టం దావా కేసు వేస్తానని రామావత్ చందు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.




చందు నాయక్ అనే వ్యక్తి బ్లాక్మెయిల్ చేస్తున్నాడని, మద్యం సేవించి టైం కాని టైం లో క్యాంపస్ కు వస్తున్నాడని చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దళిత గిరిజన నాయకుల మనోభావాలను దెబ్బతీస్తున్న ప్రైవేటు అసోసియేషన్ టీచర్స్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, హైకోర్టులో పరువు నష్టం దావా కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఓబుల రాజు, రాష్ట్ర అధ్యక్షులు కొడవండ్ల నరేష్, సభావత్ గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

### – వివరాలు వెల్లడించిన అర్బన్ సీఐ జయానాయక్

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలం లోని చదం గ్రామంలో గత మంగళవారం జరిగిన దాడిలో గాయపడి హరిజన గంగాధర(26) అనే యువకుడి మృతికి కారకులైన ముగ్గురు నిందితులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన హత్యకు గల కారణాలు ,హత్యకు పాల్పడిన నిందితుల వివరాలను వెల్లడించారు. సర్వే నెంబర్ 37లో హరిజన దొణప్ప , హరిజన పెద్ద గంగప్ప , హరిజన చిన్న గంగప్ప లకు చెరో ఎకరా భూమి తమ భాగాలకు వచ్చిందని తెలిపారు. పొలం గట్టు విషయం లో గత కొంత కాలంగా దాయాదులలో గొడవలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలోనే గత సోమవారం దొణప్ప కుమారుడు గంగాధర ఒకవైపు మరియు పెద్ద గంగప్ప కుమారులు హరిజన వంశీ , హరిజన సూర్య , చిన్న గంగప్ప కుమారుడు హరిజన శివ లు ఒకవైపు వాదులాడుకున్నారని తెలిపారు. గంగాధర ఉంటే సమస్య పరిష్కారం కాదని భావించిన పెద్ద గంగప్ప మరియు చిన్న గంగప్ప కుమారులైన వంశీ , సూర్య , శివ లు 10వ తేదీ మంగళవారం పొలం పనుల్లో నిమగ్నమైన గంగాధర పై మూకుమ్మడిగా దాడి చేసి ,తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన గంగాధర బళ్ళారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. 16వ తేదీ సోమవారం మొలకాల్మూరు రోడ్డు లోని గాలి మారెమ్మ గుడి వద్ద ముగ్గురు నిందితులు ఉండగా పట్టుకుని , వారి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనం, నేరానికి ఉపయోగించిన ఆయుధాలు , కర్రలు మరియు దస్తులను స్వాధీనం చేసుకుని కోర్టు లో హాజరు పరచినట్లు తెలిపారు. కోర్టు నిందితులకు రిమాండ్ విధించిందని ఆయన తెలిపారు.

## టీడీపీ కార్యకర్త మృతి...

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణం 24 వ వార్డు కు చెందిన టీడీపీకి చెందిన మైనారిటీ సీనియర్ కార్యకర్త గని సాబ్ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాయదుర్గం టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు మృతుడికి సంతాపం తెలియజేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీలో క్రియా శీలకంగా ఉంటూ , పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవాడని గనిసాబ్ సేవలను కొనియాడారు. ఆ కుటుం బానికి తెలుగుదేశం పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ఇంచార్జ్ కావలి రవి , దాసరి సత్యనారాయణ, బత్తుల రఘు, వాల్మీకి వెంకటేశ్వర్లు ,.రమేష్, పై తోట శ్రీనివాసులు, ప్రహ్లాద , ఆటో మల్లేష్ , తిప్పేస్వామి, తమ్మన్న , భాష , జబిఉల్లా , మల్లికార్జున , కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పెన్షనర్స్ డే సమావేశం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఇందిరాపార్క్ లో ఉన్న పెన్షనర్స్ భవనం నందు పెన్షనర్లు పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి లోకేష్ అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం అధ్యక్షులు పుల్లప్ప, రమణ, చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ 1975లో నకార ఉద్యోగ విరమణ తర్వాత ఉద్యోగులకు పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వాలు అమలు చేయాలని ఎన్నో పోరాటాలు నిరాహార దీక్షల కారణంగా అప్పటి అలహాబాద్ కోర్టులో తీర్పు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మనందరం 60 ఏళ్ల తర్వాత పదవి విరమణ అనంతరం పెన్షన్ రావడం తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుటుంబ సభ్యుల పై ఆధారపడకుండా జీవనం సాగిస్తున్నామని నకారా చేసిన సేవలను ఎన్నటికీ మరవరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుంచి పదవి విరమణ పొందిన ఉద్యోగులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ఎల్ఆర్‌జి లక్ష్యం

## విద్యాసంస్థల డైరెక్టర్, ప్రముఖ వ్యాపార వేత్త నిఖిల్ గోవింద్ రామమూర్తి

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఎస్ఆరిజి విద్యాసంస్థలను స్థాపించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్, ప్రముఖ వ్యాపార వేత్త నిఖిల్ గోవింద్ రామమూర్తి అన్నారు. హిందూపురం కిరికెర వద్ద ఉన్నా ఎల్ఆర్‌జి విద్యా సంస్థల్లో మంగళవారం ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలత ముఖ్య అథితులను ఎన్ సి సి. విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేసిన ఆడిటోరియంను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అధితులుగా పాఠశాల డైరెక్టర్ నిఖిల్ గోవింద్ రామమూర్తి, వ్యాపార వేత్త సిద్ధారెడ్డి, విద్యాసంస్థల సెక్రెటరి బాలసుందరంలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నైతిక విలువలతో కూడిన విద్య విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాల పేరును నలు దిశలా చాటడంతో పాటు పాఠశాల కీర్తి ప్రతిష్టలు చాటాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో ఎల్ఆర్‌జి విద్యాసంస్థలను స్థాపించడం జరిగిందన్నారు.




అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులతో పాటు పట్టణ విద్యార్థులు సైతం ఎంతో మందికి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ విద్యాసంస్థల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు నేడు అన్ని రంగాల్లో




రాణిస్తున్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పే రు తీసుకురావాలని, విద్యార్థులకు ఏలాంటి సౌకర్యాలు కావాలన్న తాము కల్పిస్తామన్నారు. పాఠశాల సెక్రటరి బాలసుందరం మాట డుతు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు సామాజిక సేవలో సైతం వారిని భాగ్యస్వాములు చేసి సవ రాజాభివృద్ధికి సైతం ఉపయోగపడే విదంగా మా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలో ఎక్కడాలేని విదంగా విద్యార్థుల కోసం యోగా, వ్యాయామ, గేమ్స్, స్పోర్ట్స్ తో పాటు ఎన్సిసి ఏర్పాటు చేసి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం విద్యతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు మెమోంటోలు, మెరీట్ స్కాలర్షిప్లను, వివిధ క్రీడల ల్లో రాణించిన వారికి మెమోంటో, సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఎఓ సంజీవ రెడ్డి, ఎల్డర్న్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావి ఎరెడ్డి, పబ్లిక్ స్కూల్ హెచ్ఎం భారతీ, ఎహెచ్ఎం సుధ, ఉపాద్యాయులు విజయ్, హరినాథ్, పాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు తగరం రామాంజినేయులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకర్గ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి 51వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యలయంలో గుంతకల్ పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. షర్మిలమ్మ అకుంఠిత దీక్షతో ప్రభుత్వం పైన గత ప్రభుత్వాల తప్పిదాలపై నిరంతర పోరాటం చేస్తున్న దీశాలి షర్మిలమ్మ ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సాదిస్తుంది. ఆతి పోరాట పటిమ కు నిరంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం అమె ఆడుగుజాడల్లో



నడుస్తామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి లక్ష్మి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు బి రామచంద్ర, మండల నాయకులు పి విజయమెహాన్ రెడ్డి, బి పుల్లన్న, కోర్టు మస్తాన్, దాసరి రవికుమార్, షేక్ ఇబ్రహీమ్, తలారి శ్రీనివాసులు, బూర్ల నాగరాజు, కమాన్ తిమ్మారెడ్డి, మహిళా నాయకురాళ్ళు ఎం దీప్తి, తులసి, కమల, లత తదితరులు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన డీఈవో

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యూటీఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల ఆహ్వానం పత్రికలను మంగళవారం స్థానిక డీఈఓ కార్యాలయంలో డీఈవో ప్రసాద్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం అని, యుటిఎఫ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక సదుపాయాలు సాధించడంలో కానీ, వారికి మెరుగైన వేతనాలు, ఫలాలు పై పోరాటం చేయడంలోనూ ముందున్న సంఘం అని తెలిపారు. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిన సంఘం అని, ప్రజా వ్యతిరేక నిర్ణయాల పట్ల కూడా స్పందించే సామాజిక దృక్పథం కలిగిన సంఘం అని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షులు రామప్ప జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ నాగేంద్ర సబ్ కమిటీ కన్వీనర్ చెన్నారెడ్డి మెడికల్ రిప్స్ నాయకులు శ్రీనివాసులు వివిధ మండలాల నాయకులు శ్రీనివాసులు సాదిక్ నాగేంద్ర ఓబుళపతి పవన్ కుమార్ గంగాధర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని నింబగల్లు గ్రామానికి చెందిన బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పయ్యావుల శ్రీనివాసులు మంగళవారం అనంతపురంలోని ఆయన స్వగృహంలో అందజేశారు. గ్రామానికి చెందిన బాధితులు బొల్లి లేని బాబుకు రూ.40వేలు, శ్రీరాములకు రూ.25వేల ఆర్థిక సాయం ప్రభుత్వము నుంచి మంజూరైనట్లు ఆయన తెలిపారు. పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులతో పాటు రోడ్డు ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు బాధితులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కొంక సిద్ధప్ప, నేలపాటి అంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల రాజకీయ భవిష్యత్తును అడ్డుకుంటే.. తగిన బుద్ధి చెబుతాం..

- గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణను రాజకీయం చేయడం తగదు..
- ఇతర కులస్తులు పార్టీలకు అతీతంగా కలిస్తే రాని గొడవ..
- కేవలం గౌడ్ కులస్తులు కలిస్తే వస్తుందా.?
- ఈడిగ గౌడ్ సంఘం నేతలు గరం గరం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గౌడ్ కులస్తుల రాజకీయ భవిష్యత్తును అడ్డుకుంటే.. తగిన బుద్ధి చెబుతామని ఈడిగ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, శ్రీ రేణుక ఎల్లమ్మ సొసైటీ అధ్యక్షులు జగలేటి నాగేశ్వరరావు గౌడ్, టీసీఎస్ ప్రెసిడెంట్ రఘురామయ్య గౌడ్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జోగి రమేష్, గౌతు శిరీష, కొనకల్ల నారాయణ, గౌడ్ కులస్తుల కాబట్టే అందరూ కలవడం జరిగిందని, కుల సంఘాల మీటింగ్‌కు, స్వాతంత్ర సమరయోధుల జయంతి, వర్ధంతిలకు, కుల బంధువుల శుభ, ఆశుభ కార్యక్రమాలకు, పార్టీలను అంటగట్టడం దుర్మార్గమైన చర్య అని, గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణను రాజకీయం చేయడం తగదన్నారు. ఇతర కులస్తులు కలిసినప్పుడు రాని సమస్య.. కేవలం గౌడ్ కులస్తులు కలిసినప్పుడు మాత్రమే వస్తుందా అని ప్రశ్నించారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, పీడిత వర్గాల ఆశాజ్యోతి, రైతు పక్షపాతి, బహుజనుల బంధవుడు గౌతు లచ్చన్న స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో 21 ఏళ్లకే ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. గౌతు లచ్చన్న రైతు నాయకులుగా ఉన్నప్పుడు రైతు రక్షణ, ఆల్ ఇండియా రైతు సభలతో ఎంతో మంది రైతులను చైతన్యం చేసి వారి సమస్యలను వెలుగెత్తి చూపి పరష్కారానికి కృషి చేశారన్నారు. రైతుల కోసం



పాదయాత్ర చేశారన్నారు. బహుజనుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి గౌతు లచ్చన్న ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వంలో 1952లోనే సోంపేట నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. సోంపేట నుండి ఐదు పర్యాయలు ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం శ్రీకాకుళం ఎంపీగా గెలుపొందారన్నారు. ఇలాంటి వ్యక్తికి ఎంతో మంది పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అభిమానులు ఉన్నారన్నారుఏ. ఆయన మరణించిన తరువాత అతన్ని స్మరించుకుంటూ.. వారి ఆశల స్ఫూర్తి కోసం రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు ఎన్నో చోట్ల గౌతు లచ్చన్న విగ్రహలు ప్రతిష్ట చేస్తూ వచ్చారన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల నూజివీడులో గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణలో వారి మనుమరాలుతోపాటు బీసీ నాయకులు, వివిధ కుల సంఘ నాయకులతో పాటుగా గౌడ సంఘం ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే కొంత మంది ఉదేశ్యపూర్వకంగా ప్రజాప్రతినిధులను దూషిస్తూ.. రాజకీయం చేస్తూ.. శునకానందం పొందారన్నారు. ఇలాచేస్తే తమ అవేశానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు స్వరూప్ కుమార్ గౌడ్, నారాయణ స్వామి, రమణ గౌడ్, సోమలదొడ్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో
# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**- తహశీల్దార్ మహబూబ్ బాషా**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో మంగళవారం రోజున ప్రభుత్వ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుకు స్పెషల్ ఆఫీసర్ రెవెన్యూ అధికారులు గ్రామ సర్పంచ్ ఓబులేసు రైతుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన పలు సమస్యలు వినతులు రూపంలో వస్తున్న అర్జీలను రెవెన్యూ రికార్డుల మేరకు ఆధారాలతో తప్పులు లేకుండా మంచి ప్రమాణాలతో కూడిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంతవరకు సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తామని తాసిల్దార్ మహబూబ్ బాషా అన్నారు. గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని ప్రజలకు రైతులకు మరోసారి గుర్తు చేశారు. గ్రామస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, ఈ రెవెన్యూ సంస్థలో వచ్చిన వినతులను పరిశీలించగా మొత్తం 84 అర్జీలు రాగా అందులో భూమి కొలతలకు సంబంధించి రెండు అర్జీలు, రస్తా సమస్యల ఐదు, హౌస్ సైట్ నాలుగు అర్జీలు, భూ సమస్యల 32, పెన్షన్26 , హౌసింగ్ 15 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓబులేసు, తాసిల్దార్ మహబూబ్ బాషా, స్పెషల్ ఆఫీసర్, వీఆర్వో ఇమ్రాన్, డీటీ సూర్య ప్రతాప్ యాదవ్, సర్వే డీటీ ప్రసాద్, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.